# యాక్షన్ ప్లాన్




**వేసవికి విద్యుత్‌శాఖ ముందస్తు ప్రణాళికలు**

**పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల పెంపు.. కొత్త డిటిఆర్‌ల ఏర్పాటు**

**ఫీడర్లు, లైన్ల పునరుద్ధరణపై దృష్టి**

**ఫిబ్రవరి 10నాటికి పనులు పూర్తయ్యేలా చర్యలు**



హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త: సరఫరాలో హెచ్చుతగ్గులు.. కోతలకు ఆస్కారం లేకుండా విద్యుతశాఖ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తుంది. వేసవి ప్రారంభానికి ముందే గ్రేటర్ జోన్‌పరిధిలోని విద్యుత్‌తీగలు తనిఖీ చేయడంతో పాటు అవసరమైన చోట కొత్తవిద్యుత్ తీగలు వేసేలా చర్యలు తీసుకుంటుంది. ఈమేరకు కార్యాచరణ చేపట్టింది. గత వేసవిలో విద్యుత్ డిమాండ్, వెలుగు చూసిన సాంకేతిక సమస్యలు , వినియోగదారుల నుంచి ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ఏర్పాట్లు చేస్తుంది. ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యటించి లోపాలను సరిదిద్దే పనిలో నిమగ్నమైన ఇంజనీర్లు తాజాగా ఫీడర్లు లైన్ల పునరుద్ధరణపై దృష్టిసారించారు. దీంతో విద్యుత్‌డిమాండ్ ఎంతపెరిగినా అంతరాయాలు తలెత్తకుండా నిరంతరం విద్యుత్ సరఫరా అందించేలా డిస్కం ఆపరేషన్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రేటర్‌లోని 9 సర్కిళ్లలో ఉన్నతాధికారులు విద్యుత్‌తీగలు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ల నిర్వాహణపై స్పెషల్ డ్రైవ్ చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నారు. గ్రేటర్ పరిధిలో మొత్తం 61,40,765 విద్యుత్ కనెక్షన్లు ఉండగా.. అందులో గృహ కనెక్షన్లు 50,99,190, వాణిజ్య కనెక్షన్లు 8,22,821, పారిశ్రామిక కనెక్షన్లు 36,440 కనెక్షనునన్ల ఉన్నాయి. అలాగే ఇతర కనెక్షన్లు మరో 1,82,344 ఉన్నాయి.

**పెరుగుతున్న విద్యుత్ వినియోగం..** గ్రేటర్‌లో సాధారణంగా ప్రతిరోజూ 55-60 ఎంయూల వరకు విద్యుత్ వినియోగం నమోదవుతుంది. వేసవిలో ఈవినియోగం రికార్డుస్థాయిలో 70-75మిలియన్ యూనిట్ల వరకు చేరుకుంటుంది. గత సంవత్సరం మే నెలలో 79.03 ఎంయులుగా నమోదైంది. ఈనేపథ్యంలో వచ్చే వేసవిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. 2024 మేనాటికి విద్యుత్ వినియోగం 82-85 ఎంయూలవరకు చేరుతుందని టిఎస్ఎస్పీడీఎల్ అధికారులు అంచనా వేస్తున్నారు. గ్రేటర్‌లో 250కి పైగా సబ్‌స్టేషన్‌లు ఉండగా.. సైబర్‌సిటీ, సికింద్రాబాద్, బంజారాహిల్స్ సర్కిళ్లలో సబ్‌స్టేన్లపై వేసవిలో పెరిగిన వినియోగంతో అదనపపు లోడ్ పడుతుంది. దీన్ని అరికట్టేందుకు సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్ ఫార్మర్ల కెపాసిటీ పెంచడం తోపాటు అదనపులోడ్ పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

**సబ్‌స్టేషన్‌ల వారిగా మరమ్మత్తులు..** గ్రేటర్‌లోని తొమ్మిది సర్కిళ్లలో సబ్‌స్టేషన్ల వారిగా మరమ్మత్తులు గత వారం రోజులుగా ముమ్మరం చేశారు. కాలం చెల్లిన విద్యుత్ తీగలను గుర్తించి కొత్తలైన్లు వేస్తున్నారు. కాలనీలు, బస్తీల్లో గృహాలకు సమీపంలో చెట్లు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కవర్‌కండక్టర్ తీగలు వేస్తున్నారు. తరుచూ అంతరాయాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో ఉన్నతాధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు. డిమాండ్ అధికంగా ఉన్న ప్రాంతాల్లో డీటీఆర్ (డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లు) సంఖ్యను పెంచుతున్నారు. ఒక సెక్షన్ పరిధిలో 1-2గంటలపాటు విద్యుత్‌సరఫరా నిలిపి వేస్తూ పనులు చేపడుతున్నారు. డివిజన్ల వారిగా విద్యుత్ కనెక్షన్ల సంఖ్యను బట్టి ఆయా ప్రాంతాల్లో విద్యుత్ తీగలపై పడుతున్న భారాన్ని లెకి 2స్తూ కొత్త లైన్లు వేస్తున్నారు. సర్కిళ్ల పరిధిలో విద్యుత్ డిమాండ్-సప్లైలో వస్తున్న మార్పులపై ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడూ సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు.



# హైదరాబాద్ వార్త

## కూకట్‌పల్లి నియోజకర్గంలో సమస్యల్ని పరిష్కరించాలి: ఎమ్మెల్యే మాధవరం



జోనల్ కమిషనర్ అభిలాష్ అబినవ్‌ని అభినందిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, జనవరి 23 ప్రభాతవార్త: కూకట్‌పల్లి నియోజకర్గంలో పెండింగ్‌లో ఉన్న సమస్యల్ని పరిష్కరించాలని జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్‌ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. మంగళవారం ఇటీవల నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్‌ని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలాలను అభివృద్ధి చేసి రిటర్నింగ్ వాల్స్ నిర్మించాలన్నారు. పార్కులు, గ్రేవీ యార్డులు, రోడ్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు జోనల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఏదైనా సరే అందరం కలిసి కట్టుగా పనిచేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన అవసరం వుందని ఎమ్మెల్యే తెలిపారు. పారిశుద్యం మెరుగుతోపాటు గుంతలమయంగా మారిన రోడ్లకు మరమ్మతులు చేయాలన్నారు. అపరిష్కతంగా వున్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులు చొరవచూపాలన్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్‌ని కోరగా ఆమె సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే కృష్ణారావు తెలిపారు. కార్యక్రమంలో కార్పోరేటర్లు ఆవుల రవీదర్‌రెడ్డి, ఎం.నరసింహయాదవ్, సతీష్‌గౌడ్, శ్రీనివాసరావు, పి.శిరీషలతోపాటు అధికారులు పాల్గొన్నారు.

**స్వాతంత్ర్య సమరవీరులలో అగ్రగణ్యుడు సుభాష్‌చంద్రబోస్**

చిక్కడపల్లి, జనవరి 23 ప్రభాతవార్త: తన విరోచిత పోరాటంతో ప్రజల్లో ధైర్యాన్ని నూరిపోసిన ధీరశాలి నేతాజీ సుభాష్‌చంద్రబోస్ అని వాకర్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.వివేక్, బి.వెంకటస్వామిగౌడ్ అన్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి కార్యక్రమం మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కులో వాకర్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## గుండెపోటుతో డీసీపీ కొడుకు మృతి



హైదరాబాద్, జనవరి 23 ప్రభాతవార్త: నగరంలో విషాదం చోటుచేసుకుంది. కళ్ల ముందే కన్న కొడుకు గుండెపోటుతో చనిపోయాడు. కుందన్‌బాగ్‌లో నివాసం ఉండే డీసీపీ వెంకటేశ్వర్లు కుమారుడు చంద్రతేజ్ (20) గుండెపోటుతో మృతి చెందాడు. సోమవారం రాత్రి చంద్రతేజ్‌కు గుంగెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు డాక్టర్లు తెలిపారు. చంద్రదేజ్ ఓ ప్రైవేటు కాలేజీలో మెకానికల్ ఇంజినీరింగ్ చదువుతున్నాడు. ఎన్నికల సమయంలో డీసీపీ వెంకటేశ్వర్లు సస్పెన్షన్ వేటు పడింది. చంద్రదేజ్ మృతదేహాన్ని వారి స్వగ్రామం నల్గొండ జిల్లాకు తరలించారు. చంద్రతేజ్ మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

## హైదరాబాద్ నుంచి అయోధ్యకు రైళ్లు




హైదరాబాద్, జనవరి 23 ప్రభాతవార్త: అయోధ్య రామ మందిరంలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం అట్టహాసంగా జరిగిన విషయం తెలిసిందే...దీంతో దేశం మొత్తం రామనామ స్మరణతో మారుమోగింది. ఈ క్రమంలో అయోధ్య వెళ్లాలనుకునే వారికి ఇండియన్ రైల్వే మంచి శుభవార్త తెలిపింది. అయోధ్యకు వెళ్లాలను కునే వారి కోసం హైదరాబాద్ నుంచి డైరెక్టుగా ట్రైన్ అందుబాటులోకి రానుందని దక్షిణ మధ్యరైల్వే అధికారులు పేర్కొన్నారు. హైదరాబాద్ నుంచి అయోధ్యకు ప్రతి శుక్రవారం యశ్వంత్‌పూర్....గోరఖ్‌పూర్ రైలు అందుబాటులో ఉంటుంది. ఈ రైలు యశ్వంత్ పూర్‌లో బయలు దేరుతుంది. తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన రైల్వే స్టేషన్లలో ఈ రైలు ఆగనుంది. ట్రైన్ నెం.15024 యశ్వంత్‌పూర్ నుంచి గోరఖ్‌పూర్ వరకు అందుబాటులో ఉంటుంది. ఈ రైలు గురువారం రాత్రి 11.40 గంటలకు యశ్వంత్‌పూర్ నుంచి బయలుదేరుతుంది. సిటీ 3లో

## నేడు గోల్కొండ కోటలో లైట్ అండ్ సౌండ్ షో ప్రారంభం

**హాజరుకానున్న మాజీ మంత్రి చిరంజీవి, ఎంపి విజయేంద్రప్రసాద్**



గోల్కొండ కోటకు ఇల్యుమినేషన్,
సౌండ్ అండ్ లైట్ షోను ప్రారంభించనున్న కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

హైదరాబాద్ , జనవరి 23 ప్రభాతవార్త : 11.వ,శతాబ్దపు చారిత్రక గోల్కొండ కోట చరిత్రను భవిష్యత్ తరాలకు తెలిసేలా కాకతీయుల కాలం నుంచి నేటి వరకు మన చారిత్రక వారసత్వాన్ని ప్రతిబింబిచేలా గోల్కొండ కోటలో లైట్ అండ్ సౌండ్ షోను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. దీంతో పాటుగా ఇకపై రాత్రిళ్లు కూడా దేదీప్యమానంగా కనిపించేలా ఇల్యూమినేట్ చేయనుంది. గోల్కొండ కోటలో పర్యాటకులు అవసరమైన ఏర్పాట్లను చేసే కార్యక్రమంలో భాగంగా సౌండ్ అండ్ లైట్‌షో, ఇల్యుమినేషన్ కార్యక్రమాలను కేంద్ర సాంస్కృతిక శాఖ చేపట్టింది. ఈ రెండింటినీ 24.జనవరి 2024న కేంద్ర సాంస్కృతిక, పర్యాటక ఈశాన్య రాష్ట్రాలశాఖ మంత్రి కిషన్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి మాజీ కేంద్ర మంత్రి చిరంజీవి, రాజ్యసభ సభ్యులు విజయేంద్ర ప్రసాద్ ముఖ్య అతిథులుగా విచ్చేయనున్నారు.

**ప్రాజెక్టుల గురించి..** గోల్కొండ కోటలో ప్రస్తుతం ఉన్న సౌండ్ అండ్ లైట్‌షో 1993లో ఏర్పాటు చేశారు. ప్రీ రికార్డెడ్ సౌండ్ ట్రాక్స్, ఫిక్స్‌డ్ లైట్స్‌పై ఆధారపడి ఈ షో నిర్వహిస్తారు. ప్రస్తుతమున్న పరిస్థితులకు అనుగుణంగా, అంతర్జాతీయ స్థాయిలో గోల్కొండ చరిత్రను మరింత గొప్పగా చూపించే లక్ష్యంతో కేంద్రం 3డి మ్యాపింగ్ ప్రొజెక్షన్, హై రెజల్యూషన్ ప్రొజెక్టర్లు, లేజర్ లైట్లు, మూవింగ్ హెడ్స్ వంటి ఆధునిక సాంకేతికతతో ఈ షో సందర్శకులను ఆకట్టుకోనుంది. మాల్లీ మీడియా విషయంలో ఇండియన్ ఆయిల్ ఫౌండేషన్ సంపూర్ణ మద్దతుగా నిలిచింది.

## ఘనంగా బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం స్వర్ణోత్సవం



వేదికపై నృత్యం చేస్తున్న విద్యార్థినిలు

తార్నాక, జనవరి 23 ప్రభాతవార్త: ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్ అంకిత భావం, నైపుణ్యానికి వేదికగా నిలిచి ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిందని సమాజానికి మెరిలల్లాంటి నిపుణులను అందజేసిందని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి పేర్కొన్నారు. ఒ.యూ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం స్వర్ణోత్సవాలను ఠాగూర్ ఆడిటోరియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథులుగా హాజరై వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ రవీందర్ యాదవ్, కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.డి.శ్రీరాములుతో కలిసి ప్రారంభించారు. అనంతరం ప్రొ.లింబాద్రి మాట్లాడుతూ ఇక్కడి నుంచి ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షుడు ప్రొ.వి.వెంకటరమణ మాట్లాడుతూ బిజినెస్ మేనేజ్ మెంట్ రంగంలో ఒ.యూకు బలమైన ప్రపంచస్థాయి పూర్వ విద్యార్థుల సమూహం ఏర్పడిందన్నారు. సిటీ 3వ పేజీలో



నేతాజీ సుభాష్‌చంద్ర బోస్ జయంతి సందర్భంగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఎదురుగా హార్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బీజేపీ నేతలు శ్యాంసుందర్, రాజశేఖర్‌రెడ్డి, అశోక్‌కుమార్, సర్వేష్, సురేష్, అంజన్, మురళి, నరేందర్, తరుణ్, సందీప్ పాల్గొన్నారు

## కోటి ప్రత్యంగిరా మహాయాగంలో శ్రీరాముని పట్టాభిషేకం



ఎమ్మెల్సీ వాణిదేవికి జ్ఞాపికను
అందచేస్తున్న సిద్ధేశ్వరానంద భారతి మహాస్వామి

ముషీరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త: లోయర్‌ట్యాంక్ బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో కుర్తాళం సిద్ధేశ్వర పీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి ప్రత్యంగిరా మహాయాగంలో భాగంగా శ్రీరాముని పట్టాభిషేకం అత్యంత వైభవంగా జరిగింది. అయోధ్య రామాలయ ప్రాణప్రతిష్టను పురస్కరించుకుని మహాయాగంలో మూడవరోజైన మంగళవారం శ్రీరాముని పట్టాభిషేకం కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి అనుగ్రహ భాషణ, తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ వాణిదేవి, విద్యాశాఖ కమీషనర్ దేవసేన ముఖ్య అతిథులుగా హాజరవగా రమ్యానంద భారతి స్వామి, పీఠం కో ఆర్డినేటర్ మునిపల్లె శ్రీనివాస్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మోచర్ల శశిభూషణ్ పాల్గొన్నారు.

## స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు



బోరబండ సైట్ 3లో
అక్రమ నిర్మాణాలకు నోటీసు అంటిస్తున్న రెవెన్యూ సిబ్బంది

యూసుఫ్‌గూడ, జనవరి 23, ప్రభాతవార్త : ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే ఎటువంటి వారిపైనైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఖైరతాబాద్ రెవెన్యూ మండల తహశీల్దార్ మహ్మద్ నయీముద్దీన్ హెచ్చరించారు. బోరబండ సైట్ 4లోని పిజెఆర్ క్రీడా మైదానం ఆనుకుని ఉన్న ప్రభుత్వ స్థలం గత కొన్నేళ్ళుగా కోర్టు పరిశీలనలో ఉందని అయితే కొంతమంది ఈస్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టారని తహశీల్దార్ పేర్కొన్నారు. కోర్టు ఉత్తర్వుల మేరకే అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారికి నోటీసులు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. తొందరలోనే వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు.

## చిత్తారమ్మ దేవాలయంలో శిగం ఊగుతూ గుండెపోటుతో మృతి



కుత్బుల్లాపూర్, జనవరి 23 ప్రభాతవార్త: దేవాలయ ఆవరణ లో జరుగుతున్న ఉత్సవాలలో శిగం ఊగుతూ ఒక్కసారిగా గుండెపోటుతో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని గాజులరామారంలో చోటు చేసు కుంది. పోలీసులు తెలిపిన ప్రకారం గాజుల రామారం గ్రామానికి చెందిన రాముగౌడ్ (45) శ్రీచిత్తారమ్మ దేవి ఆలయంలో సోమవారం జరిగిన శిగం ఊగే ఉత్సవాలలో పాల్గొన్నారు. శిగం ఊగుతూనే ఒక్కసారిగా గుండెపోటు రావడంతో నేలకూలాడు. వెంటనే స్థానికులు ఆతనిని ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో పేటా ఇండియా డెవెన్స్ వోప్ సొసైటీ ఆధ్వర్యంలో పగ్ కుక్కలకు శ్వాస సంబంధిత వ్యాధులతో ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందులు పడుతున్నా యని, పగ్ కుక్కలను కొనుగోలు చేయవద్దని మాస్కులతో ప్రదర్శనలు నిర్వహించారు.

## పత్తాలేని పామాయిల్, పప్పులు, చెక్కర

**కిరోసిన్, గోధుమలు నోస్టాక్ ● సమయ పాలన పాటించని దుకాణాలు**

హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త: ప్రజా పంపిణీ వ్యవస్థలో ప్రభుత్వ చౌకరధరల దుకాణాల ద్వారా ఆహార భద్రతా కార్డు (రేషన్)బియ్యం మినహా నిత్యావసర సరుకులు పంపిణీ లేకుండా పోయింది. గతంలో ప్రభుత్వ చౌకధరల దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు పంపిణీ జరిగినా తొమ్మిది సరుకులు కేవలం బియ్యాని కికే పరిమితమయ్యాయి. అవికూడా చౌకధరల దుకాణాలకు పంపిణీ అవుతున్నా.. కార్డు దారులకు పంపిణీ అంతంత మాత్రమే తయారైంది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కార్డుదారులకు అమ్మహస్తం పథకం కింద రూ.1కే కిలో చొప్పున బియ్యంతోపాటు రూ.185కి తొమ్మిది రకాల నాణ్యమైన నిత్యావసర సరుకులు పంపిణీ జరిగేవి. నెల వారీ కోటా కింద కందిపప్పు, చింతపండు, గోధుమలు, గోధుమపిండి, కారం, పసుపు, చక్కెర, ఉప్పు, పామాయిల్, తదితర సరుకులు అందేవి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం తెల్లరేషన్‌కార్డు ఆహార భద్రతాకార్డుగా మారిపోయింది. మరోవైపు నిత్యావసర సరుకులు కోటా ఒకొక్కటిగా నిలిచిపోయాయి. కేంద్ర ప్రభుత్వం పామాయిల్ సరఫరా పూర్తిగా నిలిపివేయగా మిగతా సరుకుల కోటా విడుదల సైతం క్రమంగా ఆగిపోయింది. ప్రస్తుతం కిరోసిన్, గోధులమ కోటా విడుదల అవుతున్నా.. పంపిణీ మాత్రం మొక్కుబడిగానే తయారైంది. దీంతో ప్రభుత్వ చౌకధరల దుకాణాలు కేవలం బియ్యం కోటా పంపిణీకి మాత్రమే పరిమితమైనట్లు కనిపిస్తుంది.

**తప్పని సాంకేతిక తిప్పలు..** ప్రభుత్వ చౌకరధరల దుకాణాల ద్వారా సరుకులు పంపిణీ ఈపాస్ విధానంలో బయోమెట్రిక్, ఐరిష్‌గుర్తుద్వారా అమలువుతున్న కారణంగా సాంకేతిక సమస్యల లబ్దిదారులను ఇబ్బందులకు గురిచేస్తుంది. ఒకవైపు ఆన్‌లైన్ సర్వర్ మొరాయింపు మరోవైపు బయోమెట్రిక్, ఐరిష్ గుర్తింపు నత్తకు నడక నేర్పిస్తుంది. వయోవృద్ధులు, మహిళల వేలిముద్ర, ఐరిష్ అప్‌డేట్ కాని కారణంగా ఈపాస్ గుర్తించని పరిస్థితి నెలకొంది. దీంతో అలాంటి లబ్దిదారులు ఒక్కటికి రెండు మూడు పర్యాయాలు రేషన్‌షాపు చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మొత్తం రేషన్‌కార్డులు 17,21,994 ఉన్నాయి. శివారు జిల్లాల్లో రేషన్‌కార్డులకు కలిగిన సుమారు 4నుంచి 5లక్షల కుటుంబాలు సైతం తాత్కలికంగా నగరంలోనే నివాసం ఉంటూ రేషన్ నెలసరి కోటా ఇక్కడే డ్రా చేస్తున్నారు. తాజాగా ప్రజాపాలనలో కొత్తరేషన్ కార్డుల కోసం దరఖాస్తు స్వీకరించడంతో మరోమూడు నుంచి నాలుగు లక్షలకార్డులు పెరగవచ్చునని పౌర సరఫరాల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

**అబ్దిదారులకు తప్పని బయోమెట్రిక్ తిప్పలు**




**పంపిణీ సైతం నిర్లక్ష్యమే..** ప్రభుత్వ చౌకధరల దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీలో సైతం డీలర్లు నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. దుకాణం తెరవడంలో, బియ్యం, పంపిణీలో సమయ పాలన లేకుండా పోయింది. పౌర సరఫరాల శాఖ నిబంధనల ప్రకారం ప్రతినెలా 1తేదీఉంచి 14తేదీవరకు కార్డు దారులకు సరుకులు పంపిణీ చేయాల్సి ఉంటుంది. అయితే.. నెలవారీ కోటా సరఫరాలో ఆలస్యం ఇతరత్రా కారణాలతో ప్రతినెలా 5నుంచి 18వరకు మధ్యలో వారంతపు సెలువుకు కాకుండా మిగతా సెలువు వస్తే మాత్రం గడువు మరో రెండురోజులపు పొడిస్తూ వస్తుంది పౌరసరఫరాల శాఖ. డీలర్లు తమ దుకాణాల ముం దు పంపిణీ గడువు తేదీ ప్రదర్శించని కారణంగా లబ్దిదారులకు కోటా డ్రా చేయడం సమస్యగా మారింది. దుకాణానికి స్టాక్ వచ్చిన రెండుమూడు రోజుల్లో నిల్వలు ఖాళీ అవుతున్న కారణంగా లబ్దిదారులు ఒకటో తేదీ నంచి రేషన్‌షాపుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది.

## క్యాంపుకెళ్లిన కార్పొరేటర్లు తిరిగి రావాలి : ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

**మాట వినకుంటే క్రమశిక్షణా చర్యలుంటాయని హెచ్చరిక**

**వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో టికెట్లు ఇవ్వను**

**డబ్బుల కోసం విలువలను కోల్పోవద్దు**



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్ కార్యాలయంలో
ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, జనవరి 23 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్‌పై అవిశ్వాసం పెట్టి, క్యాంపులకు వెళ్లిన కార్పోరేటర్లంతా తిరిగి రావాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం బండ్లగూడలోని మేయర్ కార్యాలయంలో కార్పోరేటర్ల క్యాంపు రాజకీయాలపై ప్రకాశ్‌గౌడ్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డిని మేయర్‌ను చేయాలని చూస్తున్నారా? ఆయన చాలా తెలివిగా ఇతరులను బుట్టలో వేసుకున్నారని ఆరోపించారు. ఈ క్యాంపు రాజకీయాలకు రాజకీయాలపై ఏమాత్రం అవగాహన లేని ఇతర కార్పోరేటర్లు బలవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా మించిపోయింది లేదని, వెంటనే తిరిగి వచ్చేయాలని, నా మాటపై నమ్మకం ఉంచి వచ్చిన వారికి మంచి రాజకీయ భవిష్యత్తును ఇస్తానని, వచ్చే ఏడాదిలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో స్వయంగా నేనే ఇంటింటికి తిరిగి మిమ్మల్ని గెలిపించుకుంటానని ఎమ్మెల్యే హామీనిచ్చారు. ప్రస్తుత మేయర్ మహేందర్‌గౌడ్ ఏం తప్పు చేశాడో చెప్పాలని, తప్పు చేసినట్లు తేలితే, అందరి సమక్షంలో విచారించి చర్యలు తీసుకుం దామని స్పష్టం చేశారు. రాజకీయా లంటే పిల్లలాట కాదని, రాజేంద్రనగర్ నియోజకవర్గం లో నేను వరుసగా నాలుగు మార్లు గెలువడం మాటలు కాదని, నిత్యం ప్రజల మధ్యన ఉం టూ, వారి ఇబ్బందులను దూరం చేసినందుకే ప్రజలు గెలిపిస్తున్నార న్నారు. డబ్బులే ముఖ్యం కాదని, విలువలు కూడా ముఖ్యమన్నారు. డబ్బులకు అమ్ముడుపోయి, బంగారు రాజకీయ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, వెంటనే తిరిగి రావాలని పిలుపునిచ్చారు. ప్రజల తీర్పుకు విరుద్దంగా ప్రవర్తిస్తే జీరోలవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, గండిపేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా, సహకార సంఘం చైర్మన్ బి.రాందాస్ ముదిరాజ్, బండ్ల గూడ కార్పోరేషన్ అధ్యక్షులు గోకరి సురేష్, కార్పోరేటర్లు సాగర్‌గౌడ్, పద్మావతి యాదవ్, తలారి పద్మ, సీనియర్ నేతలు శ్రీశైలంగౌడ్, తలారి పాండు, పాపయ్య యాదవ్, రత్నం, వెంకట్‌రెడ్డి, రజాక్, వెంకటేష్, సంగారెడ్డి, సుమన్‌గౌడ్, మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో గాయపడ్డ నెమలి

తార్నాక, జనవరి 23 ప్రభాతవార్త: ఉస్మానియా యూనివర్సిటీలో జాతీయ పక్షి నెమలి మంగళవారం వీదికుక్కల దాడిలో తీవ్ర గాయాలకు గురైంది. స్థానికుల సమాచారంతో ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని నెమలిని చేరదీసి ప్రాథమిక చికిత్స చేయించారు. అనంతరం అటవి శాఖ అధికారులకు అప్పగించారు. కాగా ఒ.యూలో ఉన్న నెమల్లకు నీరు దొరకకపోవడంతో ఒయూలోని క్యాంపుల్లో ఉండే ఇళ్ల వద్దకు అవి చేరుకుంటున్నాయి. దీంతో కుక్కలు వాటిని వేటాడుతున్నాయి. ఒ.యూ అధికారులు వాటికి నీటిని అందజేసేందుకు ఏర్పాట్లు చేస్తే బాగుంటుందని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కట్ట మైసమ్మ తల్లి, రేణుక ఎల్లమ్మ తల్లి జాతర వాల్ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

పేట్‌బషీరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త : 129 సూరారం డివిజన్‌లోని కట్ట మైసమ్మ దేవాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపి వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ తల్లి, శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషర్‌మెన్ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నెరాజు, గాజుల రామారం మున్సిపల్ డిప్యూటీ కమీషనర్ మల్లారెడ్డి, సూరారం సిఐ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ సిఐ వెంకట్‌రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ పుప్పాల భాస్కర్, దేవాలయ కమిటీ సభ్యులు వీరారెడ్డి, రాఘవరెడ్డి, సాయిగౌడ్, గణేష్, లక్ష్మారెడ్డి, మల్లేష్, భాస్కర్, మహిపాల్‌రెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీకి ఘన నివాళి



నేతాజీకి నివాళులు అర్పిస్తున్న ఎన్‌సీసీ విద్యార్థులు

అడ్డగుట్ట, జనవరి 23 ప్రభాతవార్త: సాయుధ పోరాటంలో ఆంగ్లేయులకు కంటిమీద కునుకు లేకుండా చేసిన వీరుడు సుభాష్ చంద్రబోస్ అని మల్కాజ్‌గిరి పార్లమెంట్ టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బి. గౌరిశంకర్ యాదవ్ తెలిపారు. నేతాజీ 127వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న నేతాజీ విగ్రహానికి ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొని నివాళులు అర్పించారు. ఈ కార్యాక్రమంలో టీడీపీ నేతలు నరహరి, గోపాలపురం ఎస్పై వేణుగోపాల్, ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్ గంధం, శ్రీధర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు. **తుకారంగేట్‌లో..** తుకారంగేట్ వద్ద నేతాజీ సుభాష్‌చంద్ర బోస్‌కు ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యాక్రమంలో సతీష్, నాగేశ్వర్‌రావు, ఆర్‌డీ నాగేష్, జయప్రసాద్, అల్లం విజయ్‌కుమార్, సత్యం, సునీల్, మధుసూధన్, అంథోని, రాజ్‌కుమార్, అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.

## బాక్సింగ్‌లో ప్రతిభ కనబరిచిన విదార్థినిలకు గోల్డ్ మెడల్



మధురానగర్ శ్రీనిధి పాఠశాల విద్యార్థినిలు కిక్‌బాక్సింగ్‌లో ప్రతిభ కనబరచడంతో అభినందిస్తున్న పాఠశాల డైరెక్టర్ కొల్లి లక్ష్మణ్

యూసుఫ్‌గూడ, జనవరి 23, ప్రభాతవార్త : చదువుతో పాటు వారు ఎంచుకున్న రంగాలలో తగిన విధంగా ప్రోత్సాహం అందించినపుడే భవిష్యత్తులో రానించగలుగుతారని శ్రీనిధి విద్యాసంస్థల డైరెక్టర్ కొల్లి లక్ష్మణ్ అన్నారు. అశ్మిత కేలో ఇండియా ఉమెన్ కిక్‌బాక్సింగ్ పోటీల్లో మధురానగర్ శ్రీనిధి పాఠశాలకు చెందిన విద్యార్థినిలు ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించారు. ఇందుకుగాను పాఠశాలలో వారికి ప్రశంస పత్రాలతో పాటు ఘనంగా పాఠశాల డైరెక్టర్ కొల్లి లక్ష్మణ్ సన్మానించారు. విద్యార్థులకు ఎప్పటిపుడు విద్యతో పాటు వారిలో ఉన్న ప్రతిభలను గుర్తించి అటు తల్లిదండ్రులు ఇటు ఉపాధ్యాయులు ఎప్పటికపుడు ప్రోత్సాహం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, రాజనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ జయంతి



చంద్రబోస్ జయంతి వేడుకల్లో పాల్గొన్న హరీష్‌రెడ్డి

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 23, ప్రభాతవార్త : స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని మూసాపేట నందు మంగళవారం బిజెపి సీనియర్ నాయకులు మన్నే యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పన్నాల హరీష్‌రెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ హరీష్‌రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యర సమరయోధుడు ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింసావాదంతోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తే బోస్‌మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రేమకుమార్, కార్పొరేటర్ మహేందర్, డాకయ్య, శేకర్‌గుప్తా, మనోహర్, కిషోర్, సాయి తదితరులు పాల్గొన్నారు.



సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు

## 25న మల్టీపుల్ మైలోమా క్యాన్సర్ సర్వైవర్స్ అండ్ సపోర్టర్స్ సమ్మేళనం

**మైలోమా ఫ్రెండ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ హైదరాబాద్ కన్వీనర్ టి.సుబ్రహ్మణ్యమణి**

ముషీరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త: మల్టిపుల్ మైలోమా క్యాన్సర్ సర్వైవర్స్ అండ్ సపోర్టర్స్ సమ్మేళనం ఈనెల 25న గచ్చిబౌలిలోని ఏఐజీ హాస్పటల్ నందు నిర్వహిస్తున్నట్లు మైలోమా ఫ్రెండ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ హైదరాబాద్ కన్వీనర్ టి.సుబ్రహ్మణ్యమణి వెల్లడించారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మల్టిపుల్ మైలోమా క్యాన్సర్ తో బాధపడేవారు, ఈ వ్యాధిబారిన పడి కోలుకున్న వారు, వారికి అండగా నిలుస్తున్న కుటుంబసభ్యులకు ధైర్యం కలిగించేందుకు ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మల్టిపుల్ మైలోమా బాధితులు తీసుకోవల్సిన జాగ్రత్తలు, కాలానుగుణంగా వైద్యంలో వస్తున్న మార్పులు ప్రముఖ వైద్య నిపుణులు ఈ సమ్మేళనంలో తెలియచేస్తారని అన్నారు. ఈ సమ్మేళనంలో ట్రస్ట్ ఫౌండర్ మేవాడ దిలీప్ కుమార్, ఏఐజీ హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, డాక్టర్ బాల సాహెబ్, డాక్టర్ వంశీ కృష్ణ, నిమ్స్ హాస్పటల్ నుండి డాక్టర్ సదాశివుడు, డాక్టర్ బాలా స్టాలిన్ చౌదరి, కిమ్స్ నుండి డాక్టర్ నరేందర్ కుమార్ వంటి వైద్య నిపుణులు ఈ సమ్మేళనంలో పాల్గొని, వారి అమూల్యమైన సందేశాలు అందిస్తారని తెలిపారు.

## గాంధీ ఆస్పత్రిని సందర్శించిన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్



జరుగుతున్న అభివృద్ధి పనులకోసం సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావును అడిగి తెలుసుకుంటున్న ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కమిషనర్ కర్నాన్

సికింద్రాబాద్, జనవరి 23 ప్రభాతవార్త: ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ (ఎన్‌హెచ్‌ఎం), టీఎస్‌ఎంఎస్‌ఐడీసీ డైరెక్టర్ కర్నాన్ మంగళవారం సికింద్రాబాద్ గాంధీఆస్పత్రిని సందర్శించారు. ఆస్పత్రి భవనంలోని 8వ అంతస్తులో జరుగుతున్న స్టేట్ ఆర్గాన్ ట్రాన్స్ ఫ్లాంట్ సెంటర్ పనుల పురో గతిని అడిగి తెలుసుకున్నారు. ఎంసీహెచ్, ఐవీఎఫ్ కేంద్రాలను పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న ఎలక్ట్రికల్ ఆగ్మెంటేషన్ పనులను కూడా పరిశీలించి వివరాల ను అడిగి తెలుసుకున్నారు. మంజూరైన డ్రైనేజీ, మురుగునీటి కాలువల పనులకు సహకరించాలని గాంధీఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు కోరారు. కమిషనర్ ఈఎండీని కూడా సందర్శించి ట్రామా కేర్ సెంటర్‌ను మెరుపర్చడానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యాక్రమంలో ఆర్‌ఎంఒలు, టీఎస్‌ఎంఎస్‌ఐడీసీ ఇంజనీర్లు, నర్సింగ్ సూపరింటెండెంట్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

యూసుఫ్‌గూడ, జనవరి 23, ప్రభాతవార్త : విద్యుత్ ఫీడర్ల మరమ్మత్తు కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అల్లాపూర్ ఏఇ పేర్కొన్నారు. ఈనెల 24వ తేదీ బుధవారం 11కెవి గాయత్రినగర్ ఫీడర్(33/11కెవి బోరబండ ఎస్ఎస్) ఉదయం 10:30 గంటల నుంచి 12:30 గంటల వరకు గాయత్రినగర్, తులసీ నగర్ ప్రాంతాలు 11కెవి అల్లాపూర్ ఫీడర్(33/11కెవి అయ్యప్ప సొసైటీ ఎస్ఎస్)మధ్యాహ్నం 2:00గంటల నుంచి 4:00గంటలకు వరకు అల్లాపూర్ గాయత్రి నగర్ ఇండోర్ స్టేడియం హరిహర దేవాలయం ఫ్రెండ్స్ కాలనీ లక్ష్మీనగర్ ప్రాంతాలలో ఫీడర్ల మరమ్మత్తు, చెట్టుకొమ్మలను తొలగించేందుకు విద్యుత్‌లో అంతరాయం ఏర్పడుతున్నది కనుక ప్రజలు గమనించాలని విద్యుత్ శాఖ ఏఇ కోరారు.

## వైభవంగా శ్రీరాముని పల్లకీసేవ



శ్రీరాముని పల్లకీ సేవలో పాల్గొన్న జైస్వాల్ గార్డెన్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్

హైదరాబాద్, , జనవరి 23, ప్రభాతవార్త: అయోధ్య బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్‌లోని మైసమ్మ దేవాలయంలో శ్రీరాముని పల్లకీ సేవ వైభవంగా నిర్వహించారు. సోమవారం రాత్రి కాగడాలతో, కాషాయ జెండాలతో, మహిళలు మంగళహారతులతో, బాణాసంచా కాలుస్తూ భక్తులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరసేవకుడు, జైస్వాల్ గార్డెన్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ వందల ఏళ్ల నాటి హిందువుల కల రామ మందిరం అని, అది ఈనాడు మోదీ సంకల్పంతో నెరవేరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మైసమ్మ దేవాలయ కమిటీ అధ్యక్షులు ఎన్.రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి సి.యాదవ్‌రెడ్డి, ఛైర్మన్ ఏ.రామాగౌడ్, వెల్ఫేర్ మరియు ఆలయ కమిటీ ప్రతినిధులు వెంకటేష్‌గౌడ్, జి.సురేందర్, బి.వినోద్ కుమార్, సీహెచ్ ఇంద్రసేనా యాదవ్, పి.శ్రీహరిచారి, ఎన్.స్వామిగౌడ్, సత్యనారాయణ, శ్రీధర్‌గౌడ్, శ్రీనివాస్‌గుప్తా, అశోక్‌కుమార్, లక్ష్మీకాంత్‌గౌడ్, వై.కార్తీక్, పి.రామస్వామి పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు



కార్యక్రమంలో పాల్గొన్న చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్,సంఘ సేవకులు అమృత కుమార్ జైన్

చార్మినార్,జనవరి 23 ప్రభాతవార్త : విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్ అన్నారు.పాతబస్తీ కులీకుతుబ్ షా స్టేడియంలో మంగళవారం సాయంత్రం జరిగిన ఎస్ఎస్‌జిఎం హైస్కూల్ వార్షికోత్సవంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే ఆశించిన రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు.ఎస్ఎస్‌జిఎం హైస్కూల్ కరస్పాండెంట్ దీన్‌దయాల్ అగర్వాల్ మాట్లాడుతూ నేడు విద్యారంగంలో తీవ్ర పోటీ నెలకుందని,విద్యార్థులు నిరంతరం కష్టపడి చదవాలని కోరారు.వార్షికోత్సవం సందర్భంగా కుడా స్టేడియంలో మహాయజ్ఞంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారి నరేంద్ర కుమార్ గోయల్,సంఘసేవకులు అమృత్ కుమార్ జూన్,లతామా ఫౌండేషన్ అధ్యక్షురాలు మాధవి లత,వస్త్రాల వ్యాపారి నర్సింగ్ దాస్ అగర్వాల్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంగీత దయాల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.యజ్ఞంలో పాల్గొన్న బ్రాహ్మణులను సన్మానించారు. విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

## తప్పిపోయిన బాలుడు.. చేరదీసిన పోలీసులు




చిక్కడపల్లి, జనవరి 23 ప్రభాతవార్త: 11 సంవత్సరాల వయస్సు గల ఒక బాలుడు చిక్కడపల్లి వీధుల్లో తప్పిపోయి తిరుగుతుండగా స్థానిక పోలీసుస్టేషన్ పెట్రోలింగ్ సిబ్బంది మంగళవారం స్టేషన్‌కు తీసుకువచ్చారు. పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ సీతయ్య ఆ బాలుడి పేరు అడిగి తెలుసుకుని అతడిని చేరదీసి ఆప్యాయంగా పలుకరించి వివరాలు సేకరించారు. తన పేరు వేముల శివరాజ్(11) తను సారంగాపూర్ గ్రామానికి చెందిన సాయిరాజ్ కుమారుడి అని వివరించారు. చిక్కడపల్లి పోలీసుస్టేష న్ పరిధిలోని వివేక్‌నగర్ శ్రీ హనుమాన్ దేవాలయం వద్ద తప్పిపోయి తిరుగుతున్న సమయంలో పెట్రోలింగ్ సిబ్బంది తీసుకుని రావడం జరిగిందని ఇన్‌స్పెక్టర్ సీతయ్య వివరించారు. తెలిసిన వారు 8712660160 లేదా 8712661246 ద్వారా సంప్రదించవచ్చన్నారు.

## రాహుల్‌గాంధీపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

కాంగ్రెస్‌నేత వేణుగోపాల్‌స్వామి



ర్యాలీలో పాల్గొన్న వేణుగోపాలస్వామి తదితరులు

హైదరాబాద్, జనవరి 23,ప్రభాతవార్త: ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీపై అస్సాంలో భారత్‌జోడో యాత్ర నిర్వహిస్తున్న సమయంలో చేసిన దాడి హేయమైనదని దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ సీనియర్ నేత, సిఏ వేణుగోపాల స్వామి అన్నారు. రాహుల్‌గాంధీపై జరిగిన దాడికి ,పెట్టిన అక్రమ కేసులకు నిరసనగా పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు బంజారాహిల్స్ రోడ్‌నెంబర్ 1లో మంగళవారం నిర్వహించిన శాంతియుత ర్యాలీ, నిరసన కార్యక్రమంలో వేణుగోపాల్ స్వామి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఈసందర్భంగా జివికెవన్ అంబేద్కర్ విగ్రహం నుంచి సోమాజిగూడ రాజీవ్‌గాంధీ విగ్రహం వరకు నిర్వహించిన ర్యాలీలో పెద్దఎత్తున కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

**పాతనగరంలో విద్యుత్ ఉండని ప్రాంతాలు**

చార్మినార్,జనవరి 23 ప్రభాతవార్త : విద్యుత్ మరమ్మతులు కారనంగా ఈ నెల 24వ తేదీ బుధవారం ఉదయం 10 నుంచి 12 గంటలు వరకు దారుల్‌షిఫా,12 నుంచి 2 గంటలు వరకు పురానీహవేలీ,3 నుంచి 5 గంటలు వరకు జెహరా,3 నుంచి 5 గంటలు వరకు అలీజాకోట్ల ఫీడర్ల పరిధులలో విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు విద్యుత్ అదికారులు తెలిపారు.10 నుంచి 12 గంటలు వరకు శారద కాలేజ్,12 నుంచి 2 గంటలు వరకు జంగమ్మెట్,1 నుంచి 3 గంటలు వరకు జంగమ్మెట్ ఏమిసి,3 నుంచి 5 గంటలు వరకు జహానుమా ఫీడర్ల పరిధులలో విద్యుత్ సరఫరా ఉండదని అధికారులు తెలియజేశారు.

## నిరంతర సాధనే కవిత్వానికి పదును

**ప్రముఖ రచయిత కందుకూరి శ్రీరాములు**

నాంపల్లి, జనవరి 23 ప్రభాతవార్త : సామాజిక చైతన్యం కవిత్వానికి చాలా ముఖ్యమని, నిరంతర సాధనతో శిల్పనైపుణ్యాన్ని సముపార్జించుకొని కవిత్వానికి పదును పెట్టుకోవాలని నవ కవులకు ప్రముఖ రచయిత కందుకూరి శ్రీరాములు సూచించారు. తెలంగాణ సారస్వత పరిషత్తు బొగ్గులకుంటలోని పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రఖ్యాత కవులు, రచయితలు, విమర్శకులు, పరిశోధకులు స్వీయజీవిత, సాహిత్య ప్రస్థానాలను వివరించే ప్రసంగాలపరంపర నేను నారచనలు కార్యక్రమంలో శ్రీరాములు మాట్లాడుతూ తనకు బాల్యంలోనే ఇందూరు భారతి సభ్యుడు బి.రాజేశ్వర్ సాహిత్యాభిరుచిని కలిగించారని, కవిత్వంలో ముందడుగు వేసేవిధంగా డా. నందిని సిధారెడ్డి ప్రోత్సాహం, డా. సినారె తమ పాఠాలతో పరవశింపజేసి సాహిత్యంపై అభినివేశం పెంచారని, మొక్కకు నీరుపోసినట్లు తనలోని కవిత్వాన్ని కె.శివారెడ్డి వికసింపజేశారని సవివరపరిచారు. పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సిద్ధిపేట జిల్లా రావురూకలలో 1951లో జన్మించిన కందుకూరి శ్రీరాములు ఆధునిక తెలుగుకవుల్లో అగ్రశ్రేణికి చెందినవారని, పలు ప్రతిష్టాత్మక పురస్కారాలు అందుకున్నారని పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసంలో పేర్కొన్నారు.

## టైపిస్ట్, స్టెనో ఉద్యోగాల పునరుద్ధరణకు కృషి

ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్



మాట్లాడుతున్న బల్మూర్ వెంకట్ చిత్రంలో మసూద్ అలీ

తార్నాక, జనవరి 23 ప్రభాతవార్త: సీఎం రేవంత్ రెడ్డి సహాయంతో టైపిస్ట్,స్టెనో ఉద్యోగాల పున రుద్ధరణకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ హామినిచ్చారు. తెలంగాణ టైపిస్ట్ నిరుద్యోగుల సంఘం,తెలంగాణ టైప్‌రైటింగ్, షార్ట్‌హ్యాండ్, కంప్యూటర్ ఇనిస్టిట్యూట్స్ అసోసియేషన్ సంయుక్త ఆద్వర్యంలో మంగళవారం లాలాపేట్‌లోని నఫీజ్ గార్డెన్‌లో ఇటీవల ఎమ్మెల్సీగా గెలుపొందిన ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్‌కు ఆత్మీయ సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆద్వర్యంలో భారీ గజమాలతో బల్మూర్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు అసోసియేషన్ ఆద్వర్యంలో పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టైప్, షార్ట్‌హ్యాండ్ ఉద్యోగాలకు ఆటంకంగా మారిన జీఓ నెం.145ను తొలగించి పోస్టులను పునరుద్ధరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోషాదికారి పి.శేఖర్, ప్రశాంత్, గిరీష్, శ్రీకాంత్, యస్వంత్, జి.రాములు, ప్రభాకర్‌చారి,నర్సి రెడ్డి, మోహన్, వేణుగోపాల్, వెంకటేశ్వర్లుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రేడియల్ రోడ్డు ప్రారంభోత్సవం



వట్టినాగులపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డుకు వెళ్లే రేడియల్ రోడ్డు పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ దారుగుపల్లి రేఖ యాదగిరి

నార్సింగి, జనవరి 23 ప్రభాతవార్త : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుంచి వట్టినాగులపల్లి మీదుగా ఔటర్ రింగ్ రోడ్డు వరకు వేస్తున్న రేడియల్ రోడ్డు పనుల ప్రారంభోత్సవంలో నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ దారుగుపల్లి రేఖ యాదగిరి పాల్గొన్నారు. ఏళ్ల తరబడి ఆగిపోయిన ఈ పనులు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేడియల్ రోడ్డు పనుల కోసం అధికారులు పాత రోడ్డును తవ్వేసి వదిలేయడంతో వట్టినాగులపల్లి, గోపన్‌పల్లి, గౌలిదొడ్డి, ఖానాపూర్ ప్రాంతాలకు చెందని ప్రజలు నిత్యం నరకయాతన పడ్డారన్నారు. వర్షాకాలంలో గుంతలు ఎక్కడున్నాయో తెలియక వాటిలో పడి, బురదలో ఇరుక్కొని వాహనాలు స్లిప్ అయ్యి, అనేక మంది ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల పాలయ్యారన్నారు. ఇక చలికాలం, వేసవి కాలంలో ముందు ఒక్క వాహనం వెళ్లినా దుమ్ము లేచి, వెనుక వచ్చే వాహనదారుల కళ్లల్లో పడి కూడా ప్రమాదాలు జరిగాయన్నారు. ప్రజలు, వాహనదారులు నిత్యం ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, గత సర్కారు హయాంలో మంత్రులు హరీష్‌రావ్, కేటీఆర్‌ల దృష్టికి తీసుకెళ్లామని గుర్తు చేశారు. ఇన్నాళ్లకు అధికారులు స్పందించి ఈ రేడియల్ రోడ్డు పనులను ప్రారంభించడం శుభ పరిణామమని, వీలైనంత త్వరగా ఈ రోడ్డు పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను కోరామని రేఖ యాదగిరి తెలిపారు. ఈ రోడ్డు పనులు పూర్తయితే ప్రయాణీకులకు చాలా ఉపయుక్తంగా ఉంటుందన్నారు.

## నిధులు కేటాయించి అభివృద్ధి పనులు



సుల్తాన్ నగర్‌లో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

యూసుఫ్ గూడ, జనవరి 23, ప్రభాతవార్త : నియోజక వర్గంలోని బస్తీల కాలనీల అభివృద్ధికి అవసరం అయ్యే విధంగా నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని బీఆర్ ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, జూబ్లిహిల్స్ శాసన సభ్యులు మాగంటి గోపినాథ్ అన్నారు. మంగళవారం ఎర్రగడ్డ సుల్తాన్ నగర్‌లో సీసీరోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గం పరిధిలో ఇప్పటికే కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని పెండింగ్‌లో ఉన్న పనులను కూడా త్వరగా పూర్తి చేసేందుకు తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. నియోజకవర్గం ప్రజలు మూడు సార్లు తనకు శాసన సభ్యునిగా అవకాశం కల్పించారని వారికి ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకునే భాధ్యత తనపై ఉందన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు డి.సంజీవ, నాయకులు జావేద్, ఎమ్‌డి మజర్, గంటా మల్లేష్, ఎమ్‌డి రహీమ్, ఫజల్, షౌకత్, రహీమ్, ఎమ్‌డి షరీఫ్, ఖైసర్, ఎమ్‌డి అజీమ్, సయ్యద్ రసూల్, సర్దార్, బాబ్జానీ, యాదగిరి, రామ్‌చందర్, రాము, శ్రీకాంత్ గౌడ్, బాలకృష్ణ, ధారాసింగ్, నర్సింహా, జహంగీర్, రూపేష్, మహిళా అధ్యక్షురాలు కళ్యాణి, ఉష, సక్కుభాయ్, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు నేరుగా బోర్డుల ద్వారానే వేతనాలు ఇవ్వాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి కెటిఆర్, నారాయణ

చిక్కడపల్లి, జనవరి 23 ప్రభాతవార్త: రాష్ట్రంలో కార్మికులకు నేరుగా బోర్డుల ద్వారానే వేతనాలు అందే విధంగా జరిగే పోరాటాలకు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని మాజీ మంత్రి, ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు హామీ ఇచ్చారు. మంగళవారం బిఆర్‌టియు అనుబంధ హెచ్‌ఎండబ్ల్యుఎస్ అండ్ ఎస్‌బి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం యూనియన్ అధ్యక్షుడు పి.నారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు వి.సంతోష్, రాజారత్నం, ప్రధాన కార్యదర్శి బి.కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం కెటిఆర్ మాట్లాడుతూ కార్మికులకు ఎటువంటి ఇబ్బందులు, సమస్యలున్నా తన దృష్టికి తీసుకువస్తే సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సి.మల్లారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రూప్‌సింగ్, బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్, యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.కిరణ్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారత్నం, సంతోష్, ఆంజనేయులు, వాసు, బాలకృష్ణారెడ్డి, బాలరాజు, యాదగిరి, నరేందర్, వీరస్వామి, బాలాజీ, విజయ్, రమేశ్, విఘ్నేష్ పాల్గొన్నారు.



మాసబ్ ట్యాంకు పోచమ్మబస్తీలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

## ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

జీడిమెట్ల, జనవరి 23, ప్రభాతవార్త : సూరారం ఎస్.వి ప్రనీత్‌రెడ్డి బాయ్స్ హాస్టల్లో ఉంటున్న ప్రసన్న (27) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ప్రాథమిక దర్యాప్తులో మృతుడు ఒరిస్సాకు చెందిన వాడని, జీడిమెట్ల పారిశ్రామిక వాడలో దినసరి కూలీగా విధులు నిర్వహిస్తున్నాడు. రూమ్‌లో ఎవ్వరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారని, అతని ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదని పోలీసుల తెలిపారు. ఈ మేరకు సూరారం పోలీసులు కేసు నమోదు చేసుకుని కుంటుంబ సభ్యులకు సమాచారం అందించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎమ్మెల్యే గాంధీని కలిసిన కార్పొరేటర్



ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 23, ప్రభాతవార్త : ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో నెలకొన్న సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు మంగళవారం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పర్యటించి తన దృష్టికి వచ్చిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు. దశలవారిగా అన్ని పనులు పూర్తి చేసి చక్కటి ఆహ్లదరకమైన వాతావరణం కల్పిస్తామన్నారు. కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పూజలు చేసిన ప్రజా ఏక్తా పార్టీ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త



బేగంబజార్, జనవరి 23 ప్రభాతవార్త: బేగంబజార్ డివిజన్ పరిధిలోని ఫీల్‌ఖానాలోని సీతారామ, లక్ష్మణ, హనమంత్ మందిరంలో ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త,టిడిపి సీనియర్ నాయకులు కెడి దినేష్‌లు పూజలు చేశారు.భక్తులకు తీర్థప్ర సాదాలను అందచేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ అయోధ్యలో రామమందిరాన్ని నిర్మించడం ద్వారా గొప్ప సంస్కృతిని,సంప్రదాయా లను పరిరక్షించి నట్లు తెలిపారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట్, జనవరి 23, ప్రభాతవార్త : 33/11 కేవీ నిజాంపేట్ ఎస్ఎస్ షెడ్యూల్ నిర్వహణ వల్ల 11కేవీ ఫీడర్‌లో నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు 11కేవీ నిజాంపేట్ ఫీడర్, 11కేవీ రాజధాని పాఠశాల, 11కేవీ జర్నలిస్టు కాలనీ, 11కేవీ బండారి లేఅవుట్, 11కేవీ భవ్యాసు శ్రీనివాస్ ఫీడర్ల నుండి వచ్చే విద్యుత్ సరఫరా జర్నలిస్ట్ కాలనీ, నిజాంపేట్ మెయిన్ రోడ్, గ్రీన్ ఎవెన్యూ, పాలంపల్లి విల్లాస్, భవ్యాస్ ఆనంద్, శ్రీనివాస్ హౌసింగ్ సొసైటీ, బండారి లేఅవుట్, రెడ్డి అవెన్యూ అలాగే గ్రామపంచాయతీలలో 3/11 కేవీ మైటాస్ ఎస్ఎస్ నుండి వెలువడే 11కేవీ కెఎన్ఆర్ ఫీడర్‌లో మధ్యాహ్నం 2,30నుండి సాయంత్రం 4,30వరకు చెట్ల కత్తిరింపు నిర్వహణ పనుల వల్ల కెఎన్ఆర్ కాలనీ, గాయత్రి టవర్స్ డీ మార్ట్‌పై ప్రాంతాలలో తాత్కాలికంగా విద్యుత్ నిలిపివేయదుతుందని ప్రజలు సహకరించాలని విద్యుత్ ఏఈ రాకేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

**జీడిమెట్ల..** విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను కత్తిరించే కారణంగా నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు 33/11కేవీ జీడిమెట్ల 1.11కేవీ అయోధ్య నగర్ ఫీడర్ నుండి వెలువడే విద్యుత్‌ను అయోధ్య నగర్, వినాయక్ నగర్ ప్రాంతాలలో విద్యుత్ నిలిపివేయబడుతుందని జీడిమెట్ల ఏఈ పి.ప్రసూన తెలిపారు.

## స్వాతంత్ర స్పూర్తిని చాటిన యోధుడు సుభాష్ చంద్రబోస్

**ఎమ్మెల్యే వివేకానంద**


సుభాష్ చంద్రబోస్‌కు నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

జీడిమెట్ల, జనవరి 23, ప్రభాతవార్త : స్వేచ్ఛ ఎవరో ఇస్తే తీసుకునేది కాదు, మనకు మనమే తీసుకోవాలని స్వాతంత్ర స్పూర్తిని చాటిన మహా యోధుడు సుభాష్ చంద్రబోస్ అని ఎమ్మెల్యే వివేకానంద పేర్కొన్నారు. మంగళవారం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ వెంకట్రామిరెడ్డి నగర్‌లో సంక్షేమ సంఘం అధ్యక్షులు సతీష్ గట్టోజి ఆధ్వర్యంలో నిర్వహించిన సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే కెపి వివేకానంద ముఖ్య అతిథిగా విచ్చేసి సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శేఖర్‌గౌడ్, జగన్, డివిజన్ అధ్యక్షులు ఎ.శంకరయ్య, మాజీ వార్డు సభ్యులు లక్ష్మణ్ గౌడ్, సీనియర నాయకులు రసీద్, జల్దా లక్ష్మీనాథ్, భాస్కర్‌రెడ్డి, నాయకులు హాఫీజ్, సాధక్, మోహన్‌రెడ్డి, ఆషం, మల్లేష్‌చారి, అక్బర్, వేణుయాదవ్, కనకరాజు, మహాదేవ్, రాజిరెడ్డి, రమణమూర్తి, అల్లావుద్దీన్, తేజయాదవ్, సంతోష్‌గౌడ్, వినయ్, రామచందర్, ఖలీం, సోను, మహిళా నాయకురాలు లక్ష్మీ, మౌనిక, చంద్రకళ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

**అవినీతి నిర్మూలన ధర్మయుద్ధ సంఘం అధ్యక్ష కార్యదర్శులు పి.శివకాంత్, ఎం.పురుషోత్తం**



సమావేశంలో మాట్లాడుతున్న అవినీతి నిర్మూలన ధర్మయుద్ధ సంఘం నాయకులు

ముషీరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అవినీతి నిర్మూలన ధర్మయుద్ధ సంఘం అధ్యక్ష కార్యదర్శులు పి.శివకాంత్, ఎం.పురుషోత్తం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నగర వ్యాప్తంగా జీహెచ్ఎంసీ నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ప్రభుత్వ అండతో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదుచేసినా కొన్ని ప్రాంతాలలో అధికారులు స్పందించారు కానీ గోషామహల్ సర్కిల్ 14 అధికారులు స్పందించకపోగా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించారని ధ్వజమెత్తారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు జరగలేదని, టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన పదేళ్లలో అడ్డూ అదుపూ లేకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టటంతో నగర ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ అక్రమ నిర్మాణాలపై నూతన ప్రభుత్వం విచారణ జరిపించి, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షులు విజయ్‌కుమార్, జి.శ్రీధర్, రాజేష్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

## పోరాట యోధుడు సుభాష్ చంద్రబోస్


కేక్ కట్ చేస్తున్న జంపన ప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్, జనవరి 23 ప్రభాతవార్త : సాయుద పోరాటంతోనే మన భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్దిస్తుందని నమ్మి సైన్యాన్ని ఏర్పాటు చేసి ఆంగ్లేయులను గడగడలాడించిన గొప్ప పోరాట యోదుడు సుభాష్ చంద్రబోస్ అని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అన్నారు. మంగళవారం నేతాజీ సుభాష్‌చంద్ర బోస్ జయంతి సందర్భంగా న్యూబోయిన్‌పల్లి నేతాజీ నగర్‌లో నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం కెక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ స్థానిక బస్తీవాసుల కోరిక మేరకు 25 యేండ్ల కిందట నేతాజీ సుభాష్‌చంద్ర బోస్ విగ్రహం ఏర్పాటు చేశామని, అప్పటి నుండి ప్రతియేడు నేతాజీని స్మరిస్తూ బస్తీవాసులను భాగస్వాములను చేస్తూ జయంతి, వర్ధంతి కార్యాక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అహింసావాదంతో స్వాతంత్ర్యం రాదని గాంధీజీతో విభేదించి ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించారని చెప్పారు. ఈ కార్యాక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, నేతలు ముప్పిడి మధుకర్, వెంకట్, సిద్దు, నాగేష్, ముకేష్, వరప్రసాద్ పాల్గొన్నారు

## యువత చైతన్యంపైనే దేశ భవిష్యత్తు

**మాజీమంత్రి ఈటెల రాజేందర్**


ఈటెల రాజేందర్‌ను సత్కరిస్తున్న మేడ్చెల్ జిల్లా గిరిజన మోర్చ అధ్యక్షుడు కట్టాకుమార్, ప్రధాన కార్యదర్శి డి.గిరివర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకులు కట్టా నాగరాజు తదితరులు

కుత్బుల్లాపూర్, జనవరి 23 ప్రభాతవార్త : సమాజాభ్యున్నతిలో యువత కీలకపాత్ర పోషించి దేశాన్ని సమర్థవంతంగా విజయపథం లో నడిపించాలని తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకులు, మాజీమంత్రి ఈటెల రాజేందర్ అన్నారు. కుత్బుల్లాపూర్ డివిజన్ వాజ్‌పాయ్‌నగర్ రామాలయంలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా భారతీయ జనతాపార్టీ మేడ్చెల్ జిల్లా గిరిజనమోర్చ అధ్యక్షుడు కట్టా కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సీనియర్ నాయకులు కట్టా నాగరాజు నాయకత్వంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అయోధ్యలో రామాలయ నిర్మాణానికి శ్రీకారంచుట్టిన ప్రధాని నరేంద్రమోడి దేశానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు. కార్యక్రమంలో మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా భారతీయ జనతాపార్టీ ప్రధానకార్యదర్శి డి. గిరివర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మేడ్చెల్ రంగారెడ్డిజిల్లా భారతీయ జనతా గిరిజనమోర్చ ఆధ్వర్యంలో తెలంగాణ మాజీమంత్రి, భారతీయ జనతాపార్టీ చేరికలకమిటీ చైర్మెన్ ఈటెల రాజేందర్‌ను ఘనంగా సత్కరించారు.


బిసి వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను పాతబస్తీ గొల్లకిడికికి చెందిన కల్లు సొసైటీ ప్రతినిధి బొంగు వినోభాగౌడ్

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి


మృతి చెందిన భాస్కర్

జీడిమెట్ల, జనవరి 23, ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం నెల్లూరు జిల్లా నివాసి, భాస్కర్ రెడ్డి (26) గండి మైసమ్మ హాస్టల్ ఉంటున్నాడు. మంగళవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో సూరారం నుంచి గండిమైసమ్మకు బయలుదేరాడు. మార్గం మధ్యలో సూరారం కట్ట మైసమ్మ దేవస్థానం మూల మలుపు దగ్గర తను ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనం అదుపుతప్పి విద్యుత్ స్తంభానికి ఢీకొని యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు పోలీసులకు సమచారం ఇవ్వగా, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మద్యం సేవించడం, అతివేగమే ప్రమాదానికి కారణంగా తెలుస్తుంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గణతంత్ర వేడుకలకు నాయకుల హాజరు

ఖైరతాబాద్, జనవరి 23 ప్రభాతవార్త: బస్తీల, కాలనీల, పలు చౌరస్తాలలో నిర్వహించనున్న 'గణతంత్ర' వేడుకలకు పలువురు ప్రముఖులు హాజరవ్వనున్నారు. రాజకీయ పార్టీలకు చెందిన వారు, ముఖ్యంగా మాజీ మంత్రి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ ఎం.పి. ఎం అంజన్ కుమార్ యాదవ్, మాజీ ఎం.ఎల్.ఎ చింతల రామచంద్రారెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ పి.విజయారెడ్డి తదితర ప్రముఖులు హాజరు కానున్నారు. ఆయా పార్టీల వారు ఏర్పాటు చేయనున్న మువ్వన్నెల జెండాలను ఆవిష్కరించన్నట్లు పార్టీల నాయకులు, కార్యకర్తలు తెలిపారు.

## 29 అడుగుల హనుమాన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



అల్వాల్, జనవరి 23 ప్రభాతవార్త: 29 అడుగులు ఎత్తైన హనుమాన్ విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆవిష్కరించారు. ఆయోధ్య బాల రాముని ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకుని హనుమాన్ భారీ విగ్రహ ఆవిష్కరణ జరిగింది. వెంకటాపురం కొత్తబస్తీ చౌరస్తాలో వెలిసిన హనుమాన్ విగ్రహం దాత స్వయంగా మైనంపల్లి హనుమంతరావు కావడం విశేషం. విగ్రహంతో పాటుగా ఏర్పాటుకు అవసరమైన ఖర్చు మొత్తాన్ని మైనంపల్లి భరించారు. ఆయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట రోజును విగ్రహాన్ని ఆవిష్కరించడం తన పూర్వ జన్మ శుకృతమని మైనంపల్లి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు అశోక్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, నాగేశ్వరరావు, సూర్యకిరణ్ పాల్గొన్నారు.

## హైదరాబాద్ నుంచి అయోధ్యకు రైళ్లు

దారిలో ధర్మవరం,అనంతపురం, కర్నూల్ సిటి, మహబూబ్‌నగర్ స్టేషన్ల మీదుగా శుక్రవారం ఉదయం 10.40కి కాచాగూడ స్టేషన్‌కు చేరుతుంది. శుక్రవారం ఉదయం 10.50 గంటలకు ఈ రైలు కాచిగూడ నుంచి బయలుదేరుతుంది. తెలంగాణ రాష్ట్రంలోని కాజీపేట్ జంక్షన్,సిర్పూర్ కాగజ్‌నగర్ స్టేషన్లలో ఈ రైలు ఆగుతుంది. తరువాత ప్రధాన స్టేషన్లలో ఆగుతూ మరుసటి రోజు అనగా శనివారం సాయంత్రం 4.24 గంటలకు అయోధ్య ధామ్ జంక్షన్‌కు చేరుకుంటుంది. ఇకపోతే అక్కడి నుంచి ఎవరి సౌకర్యార్థం బస్సులు, టాక్సీలు,ఆటోల ద్వార అయోధ్య రామ మందిరానికి సులువుగా చేరుకోవచ్చు.

## ఆల్ ఇండియా యూనివర్సిటీ కరాటే గేమ్స్‌కి ఎంపికైన నమ్రత, సంజయ్

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 23, ప్రభాతవార్త : కూకట్‌పల్లి చెందిన నమ్రత, సంజయ్‌లు ఆల్ ఇండియా యూనివర్సిటీ కరాటే గేమ్స్‌కు ఎంపికయ్యారు. వచ్చే నెలలో పంజాబ్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా కరాటే కోచ్ అబ్దుల్ బాకీ ఆధ్వర్యంలో నూతనంగా ఎమ్మెల్సీగా బాధ్యతలు స్వీకరించిన మహేష్ కుమార్‌గౌడ్‌ను తెలంగాణ కరాటే అసోసియేషన్ అధ్యక్షులుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ రమేష్, తమాండో కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ జనరల్ సెక్రటరీ డా.విజయ భవాని, సెయిరూపేష్, కరాటే మాస్టర్ రామస్వామి, హరి, నజీర్, జిషాన్ తదితరులు పాల్గొన్నారు.


పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ సిఎంకు వినతిపత్రం ఇస్తున్న ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు

## సమస్యల పరిష్కారం కోసం పాదయాత్ర: ఎమ్మెల్యే గాంధీ



సాయి వైభవ్ కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, మాజీ కార్పొరేటర్ సాయిబాబా తదితరులు

గచ్చిబౌలి, జనవరి 23 ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని గచ్చిబౌలి డివిజన్‌లో గల పలు కాలనీల్లో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పర్యటించారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడ సాయి ఐశ్వర్య కాలనీ, సాయి వైభవ్ కాలనీల్లో డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించడంతో పాటు వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సాయివైభవ్, సాయి ఐశ్వర్య కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు అధికారులతో కలిసి రెండు కాలనీల్లో పాదయాత్ర నిర్వహించినట్లు తెలిపారు. స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఈఈ శ్రీనివాస్, డిఈ రమేష్, విశాలాక్షి, ఎఈ జగదీష్, ఎలక్ట్రికల్ డిఈ గోపాలక్రిష్ణ, ఎఈ వేణుగోపాల్, ఎఎంఓహెచ్ నగేష్ నాయక్‌తో పాటు నాయకులు గణేష్ ముదిరాజ్, శ్రీనివాస్‌యాదవ్, చెన్నంరాజు, జంగయ్యయాదవ్, నరేష్, రాజు ముదిరాజ్, రమేష్ గౌడ్, గోవింద్, నారాయణ పాల్గొన్నారు.

## తెలంగాణ హాకీ ఆణిముత్యం జ్యోతిరెడ్డి: రాష్ట్ర హాకీ అధ్యక్షుడు కొండా విజయ్


క్రీడాకారిణి జ్యోతిరెడ్డికి చెక్కును అందజేస్తున్న తెలంగాణ హాకీ అధ్యక్షుడు కొండా విజయ్ తదితరులు

గచ్చిబౌలి, జనవరి 23 ప్రభాతవార్త : జాతీయ జూనియర్ హాకీ జట్టుకు ఎంపికైన రాష్ట్ర క్రీడాకారిణి జ్యోతిరెడ్డి తెలంగాణ హాకీ ఆణిముత్యమని రాష్ట్ర హాకీ అధ్యక్షుడు కొండా విజయ్‌కుమార్ తెలిపారు. జాతీయ జూనియర్ హాకీ జట్టుకు ఎంపికైన జ్యోతిరెడ్డి రాంచీలో నిర్వహిస్తున్న క్యాంపులు వెళ్తుండగా, తెలంగాణ హాకీ అధ్యక్షుడు కొండా విజయ్‌కుమార్ మంగళవారం నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. గచ్చిబౌలిలోని జ్యోతిరెడ్డి నివాసానికి వెళ్లి జాతీయ జూనియర్ జట్టు సభ్యురాలికి 20వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కొండా విజయ్‌కుమార్ మాట్లాడుతూ జాతీయ క్రీడ హాకీలో ఎంతో నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్న జ్యోతిరెడ్డి జాతీయ జూనియర్ హాకీ జట్టు సభ్యురాలిగా ఎంపిక కావడం సంతోషకరమన్నారు. భవిష్యత్తులో జాతీయ సీనియర్ జట్టులో సైతం చోటుదక్కించుకొని దేశానికి ప్రాతినిధ్యం వహిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. హాకీలో ఉత్తమంగా రాణించడంతో క్రీడల కోటాలో రైల్వేలో ఉద్యోగం సాధించి తోటి క్రీడాకారులకు జ్యోతిరెడ్డి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో హాకీ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని, జాతీయ క్రీడ హాకీకి తిరిగి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ప్రణాళికలు సాగిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి హాకీ అధ్యక్షుడు రెడ్డి ప్రవీణ్‌రెడ్డి, నరాల మహేశ్వరరెడ్డితో పాటు జ్యోతిరెడ్డి తండ్రి శివనాగిరెడ్డి, సోదరుడు సాయినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నియమ నిబద్ధత క్రమశిక్షణకు మారుపేరు శోభన్‌బాబు

రవీంద్రభారతి, జనవరి 23 ప్రభాతవార్త : స్వయంగా రూపొందించుకొన్న నియమ నిబద్ధతలకు, క్రమశిక్షణకు, మానవతా విలువలకు మారుపేరైన తెలుగుజాతి అందాలనటుడు శోభన్‌బాబు గత 16ఏళ్లుగా భౌతికంగా మనమధ్య లేకపోయినా అందరి గుండెల్లో అమరుడుగా నిలిచారని, అన్నిరకాల పాత్రలను అవలీల నటించి మెప్పించి ఆయా పాత్రలకే వన్నెతెచ్చి ప్రశంసలందుకున్నారని సీల్‌వెల్ కార్పొరేషన్ సీఎండి బండారు సుబ్బారావు అన్నారు. అభిమానుల కోరికమేరకు వచ్చే శోభన్‌బాబు జయంతికి హైదరాబాద్‌లో కాంస్య విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వంతో చర్చిస్తానని కోలేటి దామోదర్‌గుప్తా భరోసానిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, సీల్‌వెల్ కార్పొరేషన్, తెలంగాణ రాష్ట్ర శోభన్‌బాబు అభిమానుల సంఘం, శృతిలయ ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో పన్నెండు గంటలు నిర్విరామంగా జరిగిన నటభూషణ్ శోభన్‌బాబు 88వ జయంతి వేడుకలలో బండారు సుబ్బారావు సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కోలేటి దామోదర్ విశిష్ట అతిథులు డా. మహ్మద్‌రఫీ, శృతిలయం కార్యదర్శి ఆమని, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌బాబు, దైవజ్ఞశర్మ, కె.భోగరాజు, రామకృష్ణ, లాల్‌బహదూర్‌శాస్త్రి, సాయికామరాజు, అశోక్ తదితర శోభన్‌బాబు అభిమానులతో కలిసి ప్రముఖ నటీమణులు రోజారమణికి నటరమ్య బిరుదు, ఆమనికి నటమనోహరి బిరుదులతోపాటు శోభన్‌బాబు సిల్వర్‌క్రౌన్ ప్రదానంచేసి ఘనంగా సత్కరించారు.

### ఆకర్షికప్రేమతో జీవితాలు నాశనమన్న

## సందేశాత్మకం ఇంద్రప్రస్థం నాటకం

రవీంద్రభారతి, జనవరి 23 ప్రభాతవార్త : సమాజంలో నిష్కల్మష్య ప్రేమలు కరువై నానాటికీ అనాలోచిత, ఆకర్షిక ప్రేమలతో వెర్రివీగి క్షణికావేశాలతో జీవితాలు ఎలా నాశనమైపోతున్నాయో అందరికీ అర్థమయ్యేరీతిలో రూపొందిన నాటకమే ఇంద్రప్రస్థం. ఈ నాటకంలో తండ్రి ప్రేమలోపడ్డ తన కొడుకుకు, ప్రేమించిన అమ్మాయి తండ్రికి అండగా నిలబడాలన్న లక్ష్యంతో ప్రేమలో మునిగిపోయిన వాళ్ల తప్పుల్ని, తొందరపాటు తనం, నిర్ణయాలను ఎండగట్టి సరిదిద్దుతూ ప్రేమికులకు కండీషన్లతో క్రమశిక్షణ నేర్పించి ఆదర్శవంతమైన తండ్రిగా నిలుస్తూ ప్రతీ కొడుకు కూతురు నాన్న గొప్పదనాన్ని తెలుసుకోవాలన్న సత్యాన్ని, నాన్న ఉంటేనే ఏ ఇళ్లయినా ఇంద్రప్రస్థంలా వెలిగిపోతుందని తెలియజెప్పే సందేశాత్మక నాటకమిది. ప్రముఖ సంస్థ రసరంజని హైదరాబాద్ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో మంగళవారం రాత్రి 6.30గంటల నుండి గోపి సత్యప్రకాష్ (స్నిగ్ధ) రచన, ఎన్.రవీంద్రరెడ్డి దర్శకత్వంలో అభినయ ఆర్ట్స్ గుంటూరు వారి సమర్పణలో ప్రధానపాత్రల్లో ఎన్.రవీంద్రరెడ్డి, విసిహెచ్‌కె. ప్రసాద్, ఎన్.సూర్య, టి.లక్ష్మీ, కుసుమసాయి పాత్రోచిత అద్భుత నటనా చాతుర్యంతో విజయవంతంగా ప్రదర్శింపబడిన ఇంద్రప్రస్థం నాటకం అధికసంఖ్యలో విచ్చేసిన నాటకప్రియులు, ప్రేక్షకులను ఆలోచింపజేసి, మంచి సందేశాన్నందించి ప్రశంసలందుకుంది.



మైలార్‌దేవ్‌పల్లిలో రంగారెడ్డి,హైదరాబాద్,సికింద్రాబాద్ కల్లు సొసైటీల నాయకులు టి.ప్రేమ్‌దాస్ గౌడ్,పి.హరిచరణ్ గౌడ్,కాశీ విశ్వనాథ్ గౌడ్‌ల ఆధ్వర్యంలో సన్మాన సభలో మంత్రులు జూపల్లి కృష్ణారావు,పొన్నం ప్రభాకర్ గౌడ్,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తదితరులు

## ఘనంగా బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం స్వర్ణోత్సవం

వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ మాట్లాడుతూ ఈ డిపార్ట్‌మెంట్ ఎంబీఏ గ్రాడ్యుయేట్లకు ప్రపంచ అవకాశాలను,పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను రూపొందించడం ఇక్కడి ప్రత్యేకత అని కొనియాడారు.అనంతరం కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.శ్రీరాములు యూనివర్సిటీ బ్రాండ్ ఈక్విటీని పెంపొందించడం ద్వార 50 ఏళ్లలో డిపార్ట్‌మెంట్ ప్రభావం గురించి తెలిపారు. కొత్తకోర్సు ఎంబీఏ ట్రావెల్ అండ్ టూరిజం మేనేజ్‌మెంట్‌ను ప్రారంభించడం వంటి విజయాలను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో అలరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్యామ్ మోహన్, ప్రొ.ప్రసన్న చంద్ర, ప్రొ.టివి.రావు, ఫ్యాకల్టీ డీన్ ప్రొ.పి.వెంకటయ్య, మేనేజ్‌మెంట్ విభాగాధిపతి ప్రొ.శ్రీరాములు, ప్రొఫెసర్లు స్మిత సాంబ్రాణి,వై.జాంగీర్, సంపత్‌కుమార్, జి.విద్యా సాగర్ రావు, సమున్నత, జి.నరేష్ రెడ్డి,డా.జి.విద్యా సాగర్‌రావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కాళేశ్వరం అవినీతిపై సిట్ విచారణ జరిపించాలి

**మా తెలంగాణ పార్టీ అధ్యక్షులు కె.వీరారెడ్డి**



సమావవేశంలో మాట్లాడుతున్న వీరారెడ్డి తదితరులు

హైదరాబాద్, జనవరి 23,ప్రభాతవార్త: కాళేశ్వరం అవినీతిపై సిట్‌ఏర్పాటు చేసి విచారణ జరిపించాలని మాతెలంగాణ పార్టీ అధ్యక్షులు కె.వీరారెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమపార్టీ గత 3సంవత్సరాలుగా కాళేశ్వరం అవినీతిపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పోరాడుతుందన్నారు. కాళేశ్వరం పై కెసిఆర్ తప్పుడు లెక్కలు చూపించి బ్యాంకులు,ఆర్థిక సంస్థల నుంచి అప్పులు తెచ్చాడన్నారు. ఎలాంటి నాణ్యతా ప్రమాణాలు పాటించుండా రాత్రింబగలు పనులు చేయించినా కాళేశ్వరంతో ఎలాంటి మేలు జరగలేదన్నారు. ప్రజలకు పెట్టాల్సిన సొమ్మంతా కాళేశ్వరానికి మళ్ళించి కమిషన్లను దండుకున్నాడని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వంతో దోస్తీ చేసి ఇంత భారీ ప్రాజెక్టుకు ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసిన కెసిఆర్‌పై ఆర్థిక నేరస్తుడిగా గుర్తించి అరెస్ట్ చేయాలని లేకుండా తాను సంపాదించిన అవినీతి సొమ్ముతో విచారణను పక్కదారి పట్టించే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకపోతే మా తెలంగాణ పార్టీ నిరాహార దీక్షలు, ఉద్యమాచేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జి.క్రాంతి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

సంక్షిప్త నిట్ నం. 43/SE (M)/Sec-bad Zone/GHMC/2022-23 తేదీ: 23.01.2024. క్ర.నం.1 నిట్ నం. పైన పేర్కొన్నది. పనుల సంఖ్య 02 పనులు. అంచనా మొత్తం (రూ.లక్షలలో) రూ.292.00. మొత్తం 02 పనులకు. రూ.292.00. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం: బిడ్ దాఖలుకు ప్రారంభ తేదీ, సమయం: 24.01.2024 సా.4.00గం. బిడ్ దాఖలుకు ముగింపు తేదీ, సమయం: 30.01.2024 ఉ.11.00గం. అధికారి పేరు, చిరునామా, సెల్ నం: SE, సికింద్రాబాద్ జోన్, GHMC. సెల్ నం: 9989930374. తదుపరి వివరాలు https://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
DIPR.No.9694-PP/CL/Advt/1/2023-24 తేదీ: 23.01.2024 సం/-సూపరింటెండింగ్ ఇంజనీర్, సికింద్రాబాద్ జోన్, GHMC.

**PUBLIC NOTICE**

The General Public do here by informing that my client **Sri. DUDIMATLA KISHTAIAH** S/o. **BAYYANNA** R/o. H.No. 49-411/10/B, Bapu Nagar, Chintal, GHMC Quthbullapur Circle, Medchal- Malkajgiri District, Hyderabad-500 054. Intending to change his name from **DUDIMATLA KISHTAIAH** S/o. **BAYYANNA to DUDIMETLA KRISHNA YADAV** S/o. **BAYYANNA** as such the general public do here by informing that anyone have any objections for changing the name of my client shall contact the undersigned within 7 days from the date of this publication thereafter no claims/objections shall be entertained in any manner.

**Sd/- A. VENKATA CHARY**
**Advocate**
H.No.49-416/5/C,
Padmanagar Phase-II,
Chintal, Hyderabad-500054
**Cell : 9848115695.**

**PUBLIC NOTICE**

The General Public do here by informing that my client **Sri. D. SOMANARSAIAH @ SOMANARASAIAH. D @ SOMA NARSAIAH DUDIMETLA** S/o. **BYYANNA** R/o. H.No. 49-411/10/B, Bapu Nagar, Chintal, GHMC Quthbullapur Circle, Medchal-Malkajgiri District, Hyderabad-500054. Intending to change his name from **D. SOMANARSAIAH @ SOMANARASAIAH.D @ SOMA NARSAIAH DUDIMETLA** S/o. **BYYANNA to DUDIMETLA SOMESH YADAV** S/o **BAYYANNA** as such the general public do here by informing that anyone have any objections for changing the name of my client shall contact the undersigned within 7 days from the date of this publication thereafter no claims/objections shall be entertained in any manner.

**Sd/- A. VENKATA CHARY**
**Advocate**
H.No.49-416/5/C,
Padmanagar Phase-II,
Chintal, Hyderabad-500054
**Cell : 9848115695.**

**IN THE COURT OF THE HON'BLE IVth ADDL. SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT :: L.B. NAGAR**
**O.S. No. 535 Of 2016**

Between:
**P. Vasumathi Reddy and another** ...**Plaintiffs**
AND
**NakkaDanaiah and others** ...**Defendants**

To
**GantaYadi Reddy** S/o. G. Yella Reddy, A/a: 61 Yrs, Occ: Agriculture, R/o. Plot No.40, Sirdi Nagar Colony, Anmagal Hayath nagar, Hayathnagar, Ranga Reddy District. **(Defendant No.19)**

Please take notice that the above named Plaintiffsfiled the above suit against you for Declaration and Recovery of Possession and that the above suit O.S.No.535 of 2016 is posted for your appearance either in person or through Advocate on **20-02-2024 at 10.30. A.M.** in the above Court. That if you failed to appear on the above date, the matter will be heard and decided on merits in your absence.

(BY ORDER OF THE COURT)
**(MIRZA SAFIULLA BAIG)**
**ADVOCATE**
H.No:3-2-846/B&BA,
Kachiguda, Hyderabad-27.
**Cell: 9849949700**

**IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT: HYDERABAD**
**O.S.NO. 134 OF 2024**

**Between:**
1.Smt. Thoom Malathi, And 2 others .... **Plaintiffs**
**AND**
1. The Tahsildhar, Ameerpet Mandal.
2. All concerned. ... **Defendants**

To
All Concerned
Please take notice that, the above named Plaintiffs filed a suit for seeking declaration of Legal Heirs in respect of the below schedule property the all concerned was made as party to the above said suit, the matter is posted to 15-02-2024 for the appearance before the above said Court at 10.30 A.M. hence if anybody having objection for the same you are hereby directed to appear in person or through an advocate, before the above court on the above mentioned date, failing which the matter will be decided in Exparte.

**SCHEDULE OF PROPERTY**
All that the residential flat No.202, bearing Municipal No.6-3-850/14/202, in Second Floor, in the Building known as "CAUVERY TOWERS" having buildup area of 573.37 square feet including Common area together with an undivided share of land admeasuring 28.61 Square Yards out of 266 Square Yards of the premises bearing Muncipal No.6-3-850/14, Situated at Ameerpet Colony, Hyderabad, Telangana State and bounded as follows : **NORTH :** Open to Sky. **SOUTH :** Flat No.201. **EAST :** Staircase & Corridor. **WEST :** Open to Sky.
**(BY ORDER OF THE HON'BLE COURT)**
Sd/- **L.V.Ramana Rao,**
Advocate for Plaintiffs
Office 305, III floor, Sri Venkata Sai Residency, Mylargadda, Secunderabad PIN 500061
**Cell : 9848288542**

వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**
★ I, K. VIKRAM KUMAR S/o RAM KRISHNA R/o. H.No.14-3-100, Joshiwadi, Goshamahal, Hyderabad. Have changed name as "VIKRAM RANKAWAT S/o RAMA KISHAN RANKAWAT".

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# మండల అభివృద్ధి అధికారులకు గ్రామ సమస్యలు, వాటి శాఖలపై అవగాహన ఉండాలి : ఎమ్మెల్యే మల్‌రెడ్డి



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 23 ప్రభాతవార్త :** మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు మండలంలోని గ్రామాలలో సమస్యలపై వాటి శాఖలపై అవగాహన ఉండాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలపరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ బూర రేఖ అధ్యక్షతన జరిగిన సర్వసభ సమావేశానికి ఎమ్మెల్యే రంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మండలంలోని 18 గ్రామాలలో జాతీయ ఉపాధి హామీ పథకం పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు. 18 గ్రామాలలో 5540 జాబ్ కార్డులు ఉంటే కేవలం 186 మందికి మాత్రమే పని కల్పించడం సరి కాదన్నారు. ప్రతి పేదవాడికి ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో గత కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధిహామీ పథకం రూపొందించిందని, కానీ గత ప్రభుత్వం పథకాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. ప్రజల కోసం రూపొందించిన పథకాలను అమలు చేయాలని వెంటనే ఉపాధి హామీ పనుల పథకాన్ని సంబంధించిన పనులను గుర్తించి ఉపాధికూలీలకు ఉపాధిఅవకాశాలు కల్పించాలన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి అన్ని శాఖల అధికారులను సమన్వయపరుస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. మండల సమావేశానికి అన్నిశాఖల అధికారులు హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలని, హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకునేందుకు ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వాలని ఎంపీడీవో ఆదేశించారు. మండలంలోని చెరువు కుంటలు కబ్జాలకు గురైతే కఠినచర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలం పరిధిలోని చెరువులను, కుంటలను గుర్తించి వాటికి హద్దులు ఏర్పాటు చేయాలన్నారు. చెరువులు, కుంటలలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని రియల్టర్లు మైనింగ్ జోన్‌లోని చెరువుల కబ్జాలకు పాల్పడితే వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న వేసవికాలం దృష్టిలో ఉంచుకొని విద్యుత్ శాఖ అధికారులు మెయింటెనెన్స్ ముందుగానే చేసుకోవాలని కోరారు. ప్రజా ప్రతినిధులు అధికారులు పరస్పర అవగాహనతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ నెల చివరితో మండలంలోని సర్పంచుల పదవీకాలం ముగిస్తుండడంతో వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బింగి దాసుగౌడ్, ఉపాధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, ఎమ్మార్వో ఎంపీడీవో, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి : షేక్ అక్బర్



సమావేశంలో ప్రసంగిస్తున్న షేక్ అక్బర్

**మలక్‌పేట, జనవరి 23 ప్రభాతవార్త:** వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని, అందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని మలక్‌పేట్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ షేక్ అక్బర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో కార్యకర్తల విజయోత్సవసభ, పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని మంగళవారం మూసారాంబాగ్‌లోని ఒక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అక్బర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మలక్‌పేట్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమిష్టి కృషితో 30 వేల ఓట్లు సాధించామని, ఈ ఓటమితో ఎవరు కుంగిపోవద్దని,నైతికంగా మనం మలక్‌పేట్‌లో గెలిచామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ధైర్యంగా ప్రతి ఒక్క కార్యకర్త ముందుకు సాగాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన వారందరికి అందేలా కృషి చేయాలన్నారు. పార్టీ పటిష్టత కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత గౌరవం లభిస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో మలక్‌పేట్ నుంచి కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీని తీసుకురావాలంటే ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా పని చేయాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు అశ్వక్, మదన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ తక్కువ ఉంటే ఫిర్యాదు చేయండి : తాసీల్దార్ మాచన రఘునందన్



గ్యాస్ సిలిండర్ల ఆటోలను పరిశీలిస్తున్న తాసీల్దార్ రఘునందన్

**తుర్కయంజాల్, జనవరి 23 ప్రభాతవార్త:** గ్యాస్ సిలిండర్లు తూకం తక్కువగా ఉంటే.. ఫిర్యాదు చేసే హక్కు వినియోగదారులకు ఉందని పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తాసిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం మాడ్గులకు వచ్చిన తాసీల్దార్ రఘునందన్ మాట్లాడుతూ.. గ్యాస్ సిలిండర్లను డోర్ దాక తేకుండా రోడ్డుపైనే వదలిపోతున్నారనే ఫిర్యాదులతోపాటు, అధికంగా వసూలు చేస్తున్నారని కొందరు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. గ్యాస్ బండల పరిమాణంపై అనుమానం ఉంటే.ఎంత బరువు ఉందో తూకం వేసి పరీక్షించే హక్కు వినియోగదారులకు ఉందని స్పష్టం చేశారు.

## పేదలకు ఇళ్ల స్థలాలిచ్చేవరకు పోరాటం



కుంట్లూర్‌లో బహిరంగసభలో మాట్లాడుతున్న వెంకట్‌రెడ్డి

**హయత్‌నగర్, జనవరి 23 ప్రభాతవార్త:** పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కుంట్లూర్ గ్రామపరిధి రావినారాయణరెడ్డి కాలనీ ఫేజ్-3లో పేదల ఇళ్ల స్థలాల కోసం గుడిసెలువేసి ఏడాది పూర్తయిన సందర్భంగా సోమవారం రాత్రి ఏర్పాటు చేసిన ప్రథమ వార్షికోత్సవ బహిరంగ సభలో సీపీఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ గూడులేని పేదలకు ఇళ్లను నిర్మించేందుకు కుంట్లూర్ గ్రామ పరిధిలో పదివేలగుడిసెలు వేయించినట్లు తెలిపారు.ఏడాది కాలంగా పోరాటం కొనసాగిస్తున్న ప్రభుత్వం వారికి ఎటువంటి న్యాయం చేయలేదన్నారు. రావినారాయణరెడ్డి కాలనీలో గుడిసెవాసులకు పట్టాలిచ్చేంతవరకు పోరాటం ఆపేదిలేదన్నారు. భూదానభూములను రియల్టర్లు ఆక్రమించి ప్లాట్లను చేసి విక్రయిస్తున్నారని, ప్రభుత్వం స్పందించి దానికి కాపాడని పక్షంలో తాము ఆక్రమిస్తామన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో మిత్రపక్షంగా వ్యవహరిస్తున్నా గుడిసెవాసులకు న్యాయం చేయని పక్షంలో ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో ప్రజా నాయకులు ఇ.టి.నరసింహ, ఆందోజు రవీంద్రాచారి,ముత్యాల యాదిరెడ్డి, పాలమాకుల జంగయ్య, ఉజ్జిని రత్నాకర్, పల్లెనర్సింహ, శేఖర్‌రెడ్డి, రామస్వామి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి సత్తా చూపెడుతాం: కొలన్ శంకర్‌రెడ్డి

**సరూర్‌నగర్, జనవరి 23 ప్రభాతవార్త:** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లాలో బిజెపి సత్తా చూపెడుతామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొలన్ శంకర్‌రెడ్డి స్పష్టం చేశారు. జిల్లా రూరల్ బీజేపీ అధ్యక్షులుగా 4వ సారి నియమితులైన సందర్భంగా మంగళవారం నర్సింహారెడ్డి నివాసానికి వెళ్లిన శంకర్ రెడ్డి ఆయనకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శంకర్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరిగే ఎంపీ ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీని మూడవ సారి ప్రధానిని చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.ప్రభాకర్‌రెడ్డి, రామిడి మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : కార్పొరేటర్ జంగం శ్వేత



చెక్కులు పంపిణీ చేస్తున్న కార్పోరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి

**సైదాబాద్, జనవరి 23 ప్రభాతవార్త:** వికసిత్ భారత సంకల్పయాత్రతో పేదలకు మేలు జరుగుతుందని ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్‌రెడ్డి అన్నారు. డివిజన్‌లోని పలుచోట్ల జరిగిన వికసిత భారత సంకల్ప యాత్రలో ఆమె పాల్గొని కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన, ఉజ్వల యోజన, జీరో అకౌంట్, ముద్ర యోజన, అటల్ పింఛన్ యోజన తదితర పథకాల గురించి ప్రజలకు వివరించారు. అర్హులైన వారందరూ ఈ పథకాలకు దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని కార్పొరేటర్ సూచించారు. అనంతరం వీధి వ్యాపారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీ, భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు జంగం మధుకర్‌రెడ్డి, డిపిఓ రత్నమాల, మెడికల్ ఆఫీసర్ బ్రిజున్నీసా, వికసిత భారత సంకల్పయాత్ర కన్వీనర్ నిరంజన్ యాదవ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, అమర్నాథరెడ్డి, డివిజన్ అధ్యక్షులు గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లాలాపేట్ కమాన్‌కు మరమ్మతులు : డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి



సమస్యను తెలుసుకుంటున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

**తార్నాక, జనవరి 23 ప్రభాతవార్త :** శిథిలావస్థకు చేరుకున్న పురాతన లాలాపేట్ కమాన్‌కు మరమ్మతులు చేయిస్తామని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు స్థానికుల ఫిర్యాదు మేరకు డిప్యూటీ మేయర్ జీహెచ్ఎంసీ, విద్యుత్ విభాగాల అధికారులతో కలిసి ఆమె సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిజాం కాలంలో నిర్మించిన పురాతన లాలాపేట్ కమాన్‌కు పక్కనే ఉన్న ఇంటిని రోడ్డువెడల్పులో భాగంగా తొలగించడంతో కమాన్ కిందపడిపోయే స్థితిలో ఉందన్నారు. మరో వైపు కమాన్‌లో ఒక భారి చెట్టు ఉండటంతో ఆచెట్టును తొలగించి కమాన్‌కు మరమ్మతులు చేయిస్తామని పురాతన కట్టడాలను పరిరక్షించాల్సిన భాద్యత మనపై ఉందన్నారు. చెట్లను తొలగించే సమయంలో కమాన్‌పై ఉన్న 11కెవి విద్యుత్ లైన్లు ఉన్నాయని వాటి వల్ల సమస్య రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌పీడీసీఎల్ ఇంజనీర్ శ్రీధర్, ఏఈ రాజేష్, ఆర్టీకల్చరల్ విభాగం ఇంచార్జి సిందుజ, ఏఈ వెంకటేష్, ఎంటమాలజీ సిబ్బంది రాజశేఖర్, జేఏసీ నాయకులు శివకుమార్,చింతల కృష్ణ స్వామితో పాటు పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం : సునీల్



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న కాకుమాను సునీల్..

**తుర్కయంజాల్, జనవరి 23 ప్రభాతవార్త:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ న్యూ కమ్మగూడలో రూ.9లక్షల 50వేల రూపాయలతో నూతనంగా నిర్మించే సీసీరోడ్డు పనులకు టిపిసిసి సభ్యులు, కౌన్సిలర్ కాకుమాను సునీల్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్లముందు ఇచ్చిన మాట ప్రకారము వార్డు అభివృద్ధి చేస్తున్నామన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, చైర్‌పర్సన్ అనురాధ రామిరెడ్డిల సహకారంతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. వార్డు పరిధిలో సిసి రోడ్లు, వీధి లైట్లు, అండర్ డ్రైనేజీ, మంచినీళ్లతోపాటు ఎలాంటి సమస్య లున్న తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, గోపాల్‌రావు, వెంకట్‌రెడ్డి, అరవింద్, మల్లేష్, ప్రదీప్, సాగర్, దామోదర్ రావు, మరియన్న,

## మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్‌గా కశ్యప్

**సరూర్‌నగర్, జనవరి 23 ప్రభాతవార్త:** ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీలైన ఎంవిఎస్ఆర్, మాతృశ్రీ కాలేజీలకి సంబంధించిన మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీకి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. నాదర్‌గుల్‌లోని ఎంవిఎస్ఆర్, సైదాబాద్‌లోని మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాలలు నిర్వహిస్తున్న ఎంవిఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ బోర్డుకు నూతన చైర్మన్‌గా మాజీ ప్రధాని స్వర్గీయ పివి నర్సింహారావు మనుమడు పివిఆర్ కశ్యప్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా కార్యదర్శిగా గత రెండు పర్యాయాల నుండి చైర్మన్‌గా పని చేస్తున్న డాక్టర్ కెపి శ్రీనివాసరావు, వైస్ చైర్మన్-1గా డాక్టర్ కె.సీతారాంబాబు, వైస్ చైర్మన్-2గా ఎం.కృష్ణకుమార్, సంయుక్త కార్యదర్శి-1గా ఎంవి వాసుదేవరావు, సంయుక్త కార్యదర్శి-2గా ఆర్.పార్థసారథి, కోశాధికారిగా జూపూడి సుధాకర్, సభ్యులుగా టి.జితేంద్రనాథ్, కె.రాధాకిషన్‌రావు, ఎంవిఎస్ పవన్‌కుమార్, కె.ఉమాదేవి, ఎ.వసంతకుమార్, కె.హిరణ్మయి, ఎం.సాగరిక, కె.వెంకటేశ్వర గుప్త, ఎంబిఎస్ ప్రభాకర్‌లు ఎన్నికయ్యారు. ఈ నూతన కార్యవర్గం 2027 వరకు కొనసాగుతుంది.

## చిన్న తరహా పరిశ్రమలకు తన వంతు సహకారం అందిస్తా : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, జనవరి 23 ప్రభాతవార్త :** చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఉప్పల్ లక్ష్మినారాయణకాలనీలో చిన్న తరహా పరిశ్రమల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తన గెలుపు కోసం చిన్న తరహా పరిశ్రమల అసోసియేషన్ పూర్తి సహకారం అందించిందని, వారికి తన వంతు చేయూత అందిస్తామన్నారు. పరిశ్రమల నిర్వహకులు ఏ సమస్యవచ్చినా తనదృష్టికి తీసుకురావాలని,వారికి చేయూత అందిస్తానని పేర్కొన్నారు. పిల్లల చదువులు, అనారోగ్యంతో ఇబ్బంది పడితే వారికి ప్రభుత్వం నుంచి పూర్తి సహాయం అందజేస్తామని తెలిపారు. ఉన్నత చదువులు చదువుకున్న పిల్లలకు ఉచితంగా విద్యను అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మినగర్ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సదుపాయం కల్పించాలని అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.అలెగ్జాండర్, ప్రధాన కార్యదర్శి విజయ్ కోరారు. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ మున్సిపల్ అధికారులతో మాట్లాడి వెంటనే రోడ్లు వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు శ్రీనివాస్, ఆదినారాయణ, సురేష్, బిఆర్ఎస్ నేతలు ఆకుల మహేందర్, బన్నాల ప్రవీణ్, సాయిజెన్ శేఖర్, పాయసం గోపాల్, రాములు, ఎన్.నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యం : మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి



కాలనీలో ప్రజల సమస్యలను తెలుసకుంటున్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి..

**నేరేడ్‌మెట్, జనవరి 23 ప్రభాతవార్త :** మల్కాజిగిరి నియోకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. నేరేడ్‌మెట్ డివిజన్ యాప్రాల్, స్వర్ణాంధ్ర కాలనీ ఫేజ్-2, మహాలక్ష్మి పురం, నేరేడ్‌మెట్, జెజెనగర్,సిబిఎస్ కాలనీలో స్థానిక నాయకులు, కార్యకర్త లు పలు శాఖల అధికారులతో కలసి పర్యటించారు. కాలనీల్లో ఎదుర్కుంటు న్న సమస్యలను ప్రజలు ఎమ్మెల్యేకు తెలియజేసారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడమే తన లక్ష్యమని సమస్యల ను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో కలసి చర్చించి వాటి పరిష్కారంకోసం చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో అధికా రులు శ్రీనివాస్ యాదవ్, తుల్జాసింగ్, మల్లికార్జున్, నవీన్, సుష్మశ్రీ, రమేష్, వెంకటేష్, నాగరాజు, నాయకులు జీకె హన్మంత్‌రావు, రావుల అంజయ్య,

## షణ్ముఖ సేవలు చిరస్మరణీయం : దత్తాత్రేయ



షణ్ముఖ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గవర్నర్ బండారు దత్తాత్రేయ

**హైదరాబాద్, జనవరి 23 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర నాయకుడు రామోజు షణ్ముఖ పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయమని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. రామోజు షణ్ముఖ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. చైతన్యపురి డివిజన్ ప్రభాత్ నగర్ కాలనీలోని ఆయన నివాసానికి మంగళవారం గవర్నర్ బండారు దత్తాత్రేయ వచ్చి షణ్ముఖ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా షణ్ముఖ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట, చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్లు నాయికోటి పవన్‌కుమార్, రంగ నర్సింహగుప్తా పాల్గొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రూ.30లక్షలతో కురుమ సంఘం భవనం : కార్పొరేటర్ మందముల్ల రజితరెడ్డి

**ఉప్పల్,జనవరి 23 ప్రభాతవార్త :**ఉప్పల్‌లో రూ.30లక్షల వ్యయంతో కురుమ సంఘంభవనం నిర్మించనున్నట్లు కార్పొరేటర్ మందముల్ల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఉప్పల్ కురుమ సంఘం నేతలకు నిధుల మంజూరు పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉప్పల్‌లో కురుమ సంఘం భవనం నిర్మించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే కురుమలకు న్యాయం జరుగుతుందన్నారు. త్వరలోనే జరిగే పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్‌పార్టీకి మద్దతివ్వాలని కోరారు. రాహుల్‌గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. దశల వారిగా అన్ని సమస్యలు పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ ఎం.పరమేశ్వర్‌రెడ్డి, కురుమ సంఘం అధ్యక్షుడు గొరిగె ఐలయ్య, జన్ని రఘు, గొరిగె మల్లేష్, రేవు కృష్ణయ్య, సోము జంగయ్య, శాగ పెంటయ్య, బచ్చరామ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి : కార్పొరేటర్ పవన్‌కుమార్



పనులను పరిశీలిస్తున్న పవన్‌కుమార్ తదితరులు

**హైదరాబాద్, జనవరి 23 ప్రభాతవార్త:** అభివృద్ధిపనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ సూచించారు. కొత్తపేట డివిజన్ న్యూనాగోల్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను సంబంధిత అధికారులతో కలిసి కార్పొరేటర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్డుపనులలో నాణ్యత పాటించాలని, వర్షాకాలంలో ఎక్కడ కూడా రోడ్డుపైన నీళ్లు నిలువ ఉండకుండా సరైనటువంటి లెవెల్స్ చూసుకొని రోడ్డు వేయాలని అన్నారు. కాలనీ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో అధికారులు మత్యనాయక్, వెంకటేశ్వర్లు, కాలనీ అధ్యక్షుడు మధుసూధన్‌రెడ్డి, జ్ఞానకుమార్, సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## గత ప్రభుత్వం విడుదల చేసిన నిధులను మంజూరు చేయాలి : సబితాఇంద్రారెడ్డి



జల్‌పల్లి మున్సిపాలిటీ అభివృద్ధిపై సమీక్ష నిర్వహిస్తున్న సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, జనవరి 23 ప్రభాతవార్త:** గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో మంజూరైన స్పెషల్ డెవలప్‌మెంట్ నిధులను ఈ ప్రభుత్వం విడుదల చేసి అభివృద్ధికి సహకరించాలని మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని జల్‌పల్లి మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గాల్లో ప్రజలకు అవసరమైన మౌళిక వసతులు, సమస్యల పరిష్కారంకోసం గత ప్రభుత్వం 175 కోట్ల ప్రత్యేక అభివృద్ధి నిధులను మంజూరు చేస్తే అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం నిలిపివేయడం సమంసం కాదని, ఎన్నికలకుముందు అప్పటి సిఎం కెసిఆర్ జల్‌పల్లి మున్సిపాలిటీకి మంజూరు చేసిన రూ.25 కోట్లను సైతం ప్రభుత్వం నిలిపివేసిందనీ దీంతో మున్సిపాలిటీలో అభివృద్ధి కుంటుపడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రభుత్వానికి పేదలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే నిధులను విడుదల చేయాలని కోరారు. కాగా ఈ సమీక్షా సమావేశంలో ఆమె రూ.45 కోట్లతో మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులపై చర్చించి వాటిని త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన దరఖాస్తులపై అధికార యంత్రాంగం దృష్టి పెట్టిన నేపథ్యంలో మున్సిపాలిటీలో పారిశుధ్య సమస్యలు పెరుగుతున్నట్లు దృష్టికి వచ్చిందనీ ఈ మేరకు చర్యలు తీసుకోవాలని కమీషనర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో కమీషనర్ వసంత, ఛైర్మన్ అబ్దుల్లా సాది, వైస్ ఛైర్‌పర్సన్ ఫర్హానా నాజ్, పలువురు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యావేత్త షరీఫ్‌కు జీవిత సాఫల్య పురస్కారం



జీవిత సాఫల్య పురస్కారం అందుకుంటున్న విద్యావేత్త షరీఫ్

**వనస్థలిపురం,జనవరి 23 ప్రభాతవార్త:** వనస్థలిపురంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్స్,రైన్‌బో విద్యా సంస్థల ఛైర్మన్, విద్యావేత్త ఎం.ఎ.షరీఫ్‌కు విద్యా రంగంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా జీవిత సాఫల్య పురస్కారం అందకున్నారు. జనవరి 20వ తేదీన దుబాయ్‌లో జరిగిన మిడిల్ ఈస్ట్ ఏషియా లీడర్ షిప్ అవార్డుల కార్యక్రమంలో విద్యారంగంలో విశిష్ట సేవలు అందించినందు కు గుర్తింపుగా ఎం.ఎ.షరీఫ్‌కు విద్యారంగంలో జీవిత సాఫల్యపురస్కారంతో గౌరవించారు. విద్యారంగానికి సుమారు మూడు దశాబ్దాలుగా ఆయన చేస్తున్న కృషి, అంకితభావానికి ఈ అవార్డు నిలుస్తుందని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, మిత్రులు, సహచరులు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో విద్యారంగానికి సేవ చేసేందుకు ఆయనకు ఈ పురస్కారం మరింత స్పూర్తినివ్వాలని కోరుకున్నారు.

## నేతాజీ ఆశయాలు అమలు జరపాలి : లక్ష్మారెడ్డి



నేతాజీ సుభాష్ చంద్రబోస్ కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**కుషాయిగూడ, జనవరి 23, ప్రభాతవార్త :** స్వాతంత్ర సమరయోధులు బ్రిటిష్ గుండెల్లో నిద్రపోయిన వీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను అమలు చేసే క్రమంలో ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని నేతాజీ నగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఉత్సవాలలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన భూమిక పోషించిన ఆయన రాశాలను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బండారి నీలం రెడ్డి, రామచందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మహేందర్ గౌడ్, శివశంకర్ పరమాత్మ, మురళి గౌడ్, శ్రీనివాస్ యాదవ్, మాణిక్యం, ఇందిరాదేవి, సింగ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## హబ్సిగూడలో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**ఉప్పల్, జనవరి 23 ప్రభాతవార్త :** హబ్సిగూడ సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం విద్యుత్ మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ రాంరెడ్డి తెలిపారు. నాచారం ఫీడర్ పరిధిలోని ఐఐసిటి పరిధిలో ఉదయం పదిన్నర గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, హబ్సిగూడ స్ట్రీట్‌నెం.1 నుంచి 3 వరకు, హరిజనబస్తీ, పిఅండ్‌టి కాలనీ, కాకతీయనగర్ పార్కు తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరపఱా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించాలని కోరారు.

## మద్యం దుకాణం తొలగించండి : ఐద్వా

**ఉప్పల్, జనవరి 23 ప్రభాతవార్త :** ఉప్పల్ మెట్రోనుంచి అలీ కేఫ్‌వరకు ఉన్న సర్వీసు రోడ్డుపై కొత్తగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని తొలగించాలని ఐద్వా కార్యదర్శి పల్లవి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాగోల్ మెట్రో స్టేషన్ నుంచి అలీ కేఫ్ సర్వీస్ రోడ్డులో జీవనోపాధి కోసం ఎంతోమంది ప్రయాణాలు చేస్తుంటారని, రోడ్డుపై మద్యం దుకాణం ఉండడంవల్ల మహిళలు ఇబ్బందులు పడుతున్నారని, పొట్టకూటి కోసం దూర ప్రాంతాలనుంచి వచ్చిన మహిళలు ఈ దారిలో వెళ్లేందుకు జంకుతున్నారని, అధికారులు వెంటనే మద్యం దుకాణం లైసెన్స్ రద్దు చేయాలని కోరారు.

## కాంగ్రెస్ మహిళా సేవాదళ్ కార్యదర్శిగా వీరమణి



వీరమణికి నియామకపు పత్రాన్ని అందజేస్తున్న భవాని త్రివేది

**మలక్‌పేట, జనవరి 23 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా సేవాదళ్ కార్యదర్శిగా మలక్‌పేటకు చెందిన బుగుడాల వీరమణి నియమితులయ్యారు. ఈ మేరకు ఆల్ ఇండియా కాంగ్రెస్ సేవాదళ్ ఛీఫ్ ఆర్గనైజర్ లాలాజీ దేశమ్ నియామకపు ఉత్తర్వులను జారీ చేయగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ మహిళా విభాగం అధ్యక్షురాలు భవాని త్రివేది చేతుల మీదుగా నియామకపు పత్రాన్ని వీరమణికి అందజేసారు. ఈ సందర్భంగా వీరమణి మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి చేపడుతున్న 6 గ్యారంటీ పథకాలను అర్హులందరికీ అందేలా కృషి చేస్తామన్నారు. తన నియామకానికి కృషి చేసిన ఆర్గనైజర్ లాల్జీదేశమ్, అధ్యక్షురాలు భవాని త్రివేదిలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ ఉపాధ్యక్షులు బాబు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.